www.jananinadam.com

RNI NO:TGTEL/25/A0870

Follow :

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 4

Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad.

ఆది వారం -08- 2025

➤ పేజీలు : 8 ➤ వెల : రూ.2.00



## ముస్లింలకు గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్

# బక్రీద్ శుభాకాంక్షలు

హైదరాబాద్: ముస్లిం సోదరులకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ అజ్ పండుగ త్యాగ స్ఫూర్తిని, అత్యున్నత భక్తిని సూచిస్తుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం ఈ పండుగ ఉద్దేశాలని పేర్కొన్నారు. శాంతి, ఐక్యతకు బక్రీద్ ప్రతీక అని చెప్పారు.త్యాగానికి బక్రీద్ ప్రతీక అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని సందేశాన్ని ఇస్తుందని చెప్పారు.



## నేడు తెలంగాణ మంత్రి వర్గ

# విస్తరణ

- కొత్తగా ముగ్గురు లేదా నలుగురికి చోటు
- రేవంత్ సీనియర్లతో మంతనాలు
- నిన్న మీనాక్షి నటరాజన్ తో రెండు గంటల పాటు చర్చలు
- హస్తిన పెద్దల సూచనలతో మంత్రి వర్గ విస్తరణకు అడుగులు
- రెడ్డి, బిసి, ఎస్సీ, మైనార్టీలకు కొత్త మంత్రి వర్గంలో అవకాశం
- నేడు గవర్నర్ అందుబాటులో ఉండాల్సిందిగా కోరిన ప్రభుత్వం

2వ పేజీలో...



## రోహిణి తర్వాత మాడు

# పగులుతోంది..

హైదరాబాద్, జూన్ 7, : రోహిణి కార్తె తన ప్రభావాన్ని చూపుతుంది. అకాల వర్షాలు, నైరుతి రుతు పవనాలు ముందుగానే రావడంతో ఈ ఏడాది రోహిణి కార్తెను తప్పించుకున్నట్లే అనుకున్నప్పటికీ కానీ రివర్స్ కొడుతుంది. నైరుతి రుతుపవనాల గమనం మందగించింది. దీంతో ఉక్కపోతతో పాటు గరిష్టంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వర్షాలు పడటం వల్ల మరింత ఉక్కపోత, తీవ్ర స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ చల్లటి వాతావరణంతో ఉన్న రెండు తెలుగు రాష్ట్రాలు ఇప్పుడు వేడిమితో ఉడికెక్కిపోతున్నాయి. మరో వారం రోజుల పాటు ఇలాంటి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ కేంద్రం అధికారులు స్పష్టం చేశారు.

2వ పేజీలో...



2వ పేజీలో...

## రూ.7 కోట్లతో ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి

## మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ సిటీ, జూన్ 07 : కనగల్ మండలం ధర్వేశిపురంలో కొలువైన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని రూ.7 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం పరిసమాప్తి అయ్యాయి. మూడు రోజులుగా పూజాది కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. చివరి రోజు శనివారం ఉదయం ఆలయం వద్ద 108 కళాశాలలతో అష్టోత్తర శతక అభిషేకం కార్యక్రమంతో పాటు మహా పూర్ణహుతి, త్రిశూల స్థానం, నిరాజనం, మంత్రపుష్పం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.



## నిందలు, దందాలు, చందాలు..

## ఇదే కాంగ్రెస్

# పాలన

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టును ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కార్ నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.

2వ పేజీలో...

## మ్యాచ్‌ఫిక్సింగ్ వల్లే ఎన్‌డిఎ కూటమి గెలుపు : రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ : మహారాష్ట్రలో ఎన్‌డిఎ కూటమి రిగ్గింగ్‌కి పాల్పడిందని, ముందస్తు ప్రణాళికబద్ధమైన మ్యాచ్‌ఫిక్సింగ్ ఆపరేషన్ నిర్వహించడం వల్లే ఆ కూటమి అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించిందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి గెలుపుకు గల కారణాలపై ఆయన తాజాగా 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఆంగ్ల దినపత్రికకు రాసిన వ్యాసంలో వివరించారు. ఈ వ్యాసానికి సంబంధించిన క్లిప్పింగ్‌ను ఆయన శనివారం ఎక్స్ పోస్టులో షేర్ చేవారు. ముందుగా ఎన్నికల సంఘం నుంచే రిగ్గింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. నకిలీ ఓటర్లను సృష్టించడం, ఆ తర్వాత బోగస్ ఓట్లే లక్ష్యంగా పోలింగ్.. ఆ తర్వాత భారీ మెజార్టీతో బిజెపి గెలవడం.. ఆ తర్వాత ఆధారాలన్ని దాచడం ఈ చర్యలతోనే బిజెపి గెలుస్తుంది. మహారాష్ట్రలో జరిగిన రిగ్గింగ్‌ను ఆయన మ్యాచ్‌ఫిక్సింగ్‌తో పోల్చారు. మోసం చేస్తే కచ్చితంగా గెలుస్తారు. కానీ వ్యవస్థల్ని దెబ్బతీస్తుంది. ఇలాంటి ఫలితంపై ప్రజల విశ్వాసాన్ని నాశనం చేస్తుంది అని ఆయన అన్నారు. మహారాష్ట్రలో జరిగిన మ్యాచ్‌ఫిక్సింగ్.. త్వరలో బీహార్‌లో కూడా జరగనుంది. మ్యాచ్‌ఫిక్సింగ్ ఎన్నికలు ఏ ప్రజాస్వామ్యానికైనా విషంలాంటివి అని రాహుల్‌గాంధీ అన్నారు.




## జూలై నెలలో కొత్త మున్సిపాల్టీ

# ఎన్నికలు

2వ పేజీలో...

హైదరాబాద్, జూన్ 7, : తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఈ నెల చివరి వారం లేదా జులై తొలి వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల పదవీకాలం 2024 జనవరి 31న ముగిసింది. జిల్లా, మండల పరిషత్తులంటే ఎంపీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన, జెడ్పీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన ముగిసింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విషయానికి వస్తే చాలా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం జనవరి 26, 2025న ముగిసింది. కొన్నింటికి 2021లో ఎన్నికలు జరిగాయి. వాటి పదవీకాలం ఇంకా ఉంది. ఈ పదవీకాలం ముగిసిన స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల ద్వారా పాలన సాగుతోంది. గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు కొన్ని మున్సిపాలిటీలకు 2021లో ఎన్నికలు జరిగాయి. వీటి పదవీకాలం 2026లో ముగియనుంది. తెలంగాణలో 12,991 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా 223 పంచాయతీలను ఏర్పాటు చేశారు.



## పత్తి సాగుకే

# రైతుల మొగ్గు

## సోయాతో నష్టాలు తప్పవన్న భయం

ఆదిలాబాద్,జూన్7: ఆదిలాబాద్ జిల్లాలో ఏటా పత్తి సాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది పత్తి పంట సాగు వైపే రైతులు మళ్లీ పరుగులు తీస్తున్నారు. గత అనుభవంతోనే ఈసారి పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు అధికంగా ఆసక్తి చూపుతున్నారు.వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి జిల్లా వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబడులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితా లు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి పంటను సాగు చేసిన అనుభవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన సోయా, కంది పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో సోయా, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబో మంటున్నారు.

# నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన



బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది అంటు మండిపడ్డారు కెటిఆర్.గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్‌ఏ, ఏజెన్సీ పోదన్నారు కెటిఆర్. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదని దుయ్యబట్టారు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడన్నారు. . అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు నష్టం జరిగితే ఎన్‌డీఎస్ఏ రాదని, అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరని అగ్రహం వ్యక్తం చేశారు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోయినా, పెద్దవాగు ప్రాజెక్ట్ రెండుసార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడన్నారు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని

మొదటిపేజీ తరువాయి...

బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ సంస్థ ఎన్‌డీఎస్ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికి రానిదైతే ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించారని రేవంత్ రెడ్డిని నిలదీశారు కెటిఆర్. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసన్నారు. కాళేశ్వరం విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటున్నాడని కెటిఆర్ ఫైర్ అయ్యారు. . కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవా దులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఓనరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతుల్లేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడడు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష.' అని కేటీఆర్ అన్నారు.

## శాతవాహన కళాశాల కూల్చివేతను నిరసిస్తూ సిపిఎం ఆందోళన: ఉద్రిక్తత

విజయవాడ : విజయవాడ శాతవాహన కాలేజీ కబ్జాకోరులను అరెస్ట్ చేయాలని, కాలేజీనీ ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నడపాలని సిపిఎం డిమాండ్ చేసింది. విజయవాడలోని శాతవాహన కళాశాలను కూల్చివేసిన ఘటనకు నిరసనగా %ౌ% శనివారం సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన, ధర్నా కార్యక్రమం జరిగింది. మహిళలు, విద్యార్థులు, యువత ఈ ధర్నాలో పాల్గొని శాతవాహన కళాశాలను, భూములను కాపాడాలని పెద్ద ఎత్తున నినాదించారు. అర్ధరాత్రి సమయంలో బుల్డోజర్‌తో కళాశాలను కూల్చివేశారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించేందుకు వెళ్ళిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. లోపలికి ప్రవేశం లేదని వాదించారు. సిపిఎం నాయకులకు, పోలీసులకు వాగ్వాదం, తోపులాట జరిగాయి. గేటు ఎక్కి ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన బ్యానర్‌లు చింపివేసి ఆందోళన చేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గేటు వద్దనే ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్ మాట్లాడుతూ%ౌ% అర్ధరాత్రి శాతవాహన కళాశాలను కూల్చివేయడం దుర్మార్గమన్నారు. విజయవాడలో గతంలో ఎన్నడూ బుల్డోజర్ సంస్కృతి లేదని చెప్పారు. కబ్జాలకు గురవుతున్న శాతవాహన కళాశాలను, భూములను ప్రభుత్వం రక్షించాలని డిమాండ్ చేశారు. కళాశాలను ప్రభుత్వమే స్వాధీనపరచుకుని ప్రభుత్వ కళాశాలగా నడపాలని కోరారు. రాష్ట్రం నడిబడ్డున ముఖ్యమంత్రితో సహా రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ కార్యాలయాలున్న విజయవాడ నగరంలో అర్ధరాత్రి బుల్డోజరులు వచ్చి కాలేజి భవనాలను కుప్పకూల్చేయడం విజయవాడ చరిత్రలో ఏనాడు చూడలేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దాదాపుగా 55 యేళ్ళ చరిత్ర కలిగిన శాతవాహన కాలేజి, వేలాది మంది విద్యను అభ్యసించిన ఈ కాలేజిని ప్రభుత్వ అండతో కబ్జాదారులు కోర్టు తీర్పుల పేరుతో అడ్డగోలుగా కబ్జా చేస్తుంటే ప్రభుత్వం కళ్ళు మూసుకుని కూర్చుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ పెద్దల అండతోనే కబ్జాకోరులు ఈ విధంగా రెచ్చిపోయారని నిప్పులుచెరిగారు. 200 కోట్ల రూపాయల విలువైన ఈ కళాశాల ఆస్తిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని చెప్పారు.

మొదట తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.సి రాజేంద్రప్రసాద్ మీద ఆరోపణ వచ్చిందని, ప్రభుత్వ యంత్రాంగం కళ్ళు మూసుకుని కూర్చుందని%ౌ% ఇప్పుడు మరొకరు అర్ధరాత్రి కాలేజిని కూల్చివేశారని అన్నారు. కళాశాలను కూల్చివేస్తే విద్యార్థుల భవిష్యత్ ఏమిటి ? అని ప్రశ్నించారు. ఇందులో పనిచేసే అధ్యాపకుల భవిష్యత్ ఏంటి ? అని అడిగారు. విజయవాడలో ఇకపై ఏ విద్యాసంస్థను, ఏ ప్రభుత్వ స్థలాన్ని కాపాడే పరిస్థితి ఈ ప్రభుత్వానికి లేకుండా పోయిందని%ౌ% వీరే కోర్టులలో కేసులు వేస్తున్నారు, వీరే ఫిర్యాదులు చేస్తున్నారు, అందరూ కుమ్మకైపోయారని అన్నారు. దీనిలో అధికార పార్టీ ఎం.ఎల్.సి భాగస్వామ్యులయ్యారనీ, తెరవెనుక ఎంతమంది ఉన్నారో తెలియదు అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ చీమచిటుక్కుమన్నా సోషల్ మీడియాలో స్పందిస్తారు అంటున్నారు%ౌ% ఇప్పటి వరకు ఎందుకు ఈ విషయమై స్పందించలేదు ఇక్కడికి ఎందుకు రాలేదు%ౌ% అర్ధరాత్రి పూట కాలేజి భవనాలు కూల్చివేయాలని సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చిందా ? అర్ధరాత్రి నుండి తెల్లవారే వరకు ఇంత జరుగుతున్నా ప్రభుత్వానికి, యంత్రాంగానికి కనపడటం లేదా ? కళ్ళు మూసుకుని ఉన్నారా ? అని ప్రశ్నించారు. ఈ కాలేజి మాత్రమే కాదు ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ కళాశాల భూములను కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. కొద్ది రోజుల క్రితం నగరంలో వివాదాల పేరుతో అన్నపూర్ణ థియేటర్‌ను బుల్డోజర్‌తో కూల్చివేశారని, ప్రభుత్వం అవినీతిపరులకు, కబ్జాకోరులకు అండగా నిలుస్తుందని, బుల్డోజర్ కూల్చివేతలకు మద్దతుగా నిలుస్తుందని దుమ్మెత్తిపోశారు. నగరంలో ఇంత జరుగుతున్నా పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు ఏమయ్యారు ? ఇంచార్జ్ మంత్రి బిజెపి నాయకులు ఏమయ్యారు ? వీరంతా కబ్జాదారులతో కుమ్మక్కయ్యారా ? లేదంటే ఈ విషయాలపై ఎందుకు మాట్లాడటం లేదు ? ఎందుకు చర్చలు తీసుకోవడం లేదు ? అని అడిగారు. అర్ధరాత్రి బుల్డోజర్‌తో కాలేజీని కూల్చితే కిమ్మనకుండా ఉన్న యంత్రాంగం ఈ రోజు కూల్చివేతలను పరిశీలిస్తామంటే మాత్రం అనుమతులు లేవు అని అడ్డుకుంటున్నారంటే %ౌ% ఈ ప్రభుత్వం ఎవరికి అండగా నిలబడుతుంది ? అని ప్రశ్నించారు. ఇది అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూమి అని, యజమానులకు సంబంధం లేదని చెప్పారు. ప్రయివేటు యాజమాన్యాలు గొడవలు పడుతున్నాయని అందుకే ప్రభుత్వం ఈ కళాశాలను, భూములను స్వాధీనం చేసుకోవాలని చూస్తుందని అన్నారు. ఇక్కడ ప్రభుత్వమే కళాశాలను నడపాలని, కళాశాల అవసరాలకు మించిన భూమి ఉంటే ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని నేతలు స్పష్టం చేశారు. రాజధాని కోసం 44 వేల ఎకరాలు రైతుల వద్ద నుండి పూలింగ్ తీసుకుంటాము అని అంటున్నారు. నగరం నడిబడ్డున ఉన్న 5 ఎకరాల భూమిని ఎందుకు ప్రభుత్వం కాపాడటం లేదు%ౌ% ఇప్పటికైనా కళాశాలను ప్రభుత్వం స్వాధీన పరచుకుని ప్రభుత్వ కళాశాలగా నడపాలని నేతలు కోరారు. అందరూ కుమ్మకై కళాశాలను, భూములను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యార్థులు, తల్లితండ్రులు, మేధావులు ఈ విషయమై ప్రశ్నించాలని కోరారు. కళాశాలను కాపాడుకునేందుకు, ప్రభుత్వ కళాశాలగా నడిపేంత వరకు సిపిఎం పోరాటం చేస్తుందని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, నగర కార్యదర్శులు బి.రమణారావు, బోయ సత్యబాబు, పి.కృష్ణ, నగర నాయకులు టి.ప్రవీణ్, విష్ణు ,కోరాడ రమణ, చంద్రశేఖర్, సూరిబాబు, పీరు, జాన్సి , నాగేశ్వర రావు, ఆషా, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి సాగుకే రైతుల మొగ్గు

మొదటిపేజీ తరువాయి...



ఇలాంటి పరిస్థితు ల్లో ఈ ఏడాది పత్తి పంటనే సా గు చేసేందుకు జిల్లా రైతులు అ ధికంగా ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు భావిస్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తుంది.అంచనాలకు మించిన ధరలుఅంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఎచ్చుతగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని ప్రచారం జరిగినప్పటికీ గతేడు పత్తి పంటల ధరలు అంచనాలకు మించి ధర పలికింది. పంట చేతికి వచ్చినప్పటి నుంచి కొనుగోలు ముగిసే వరకు మద్దతు ధరను మించిన ధరలేదక్కాయి. తెల్ల బంగారం సిరులు కురిపించడంతో ఈ సారి కూడా రైతులు పత్తి పంటపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్‌లో జిల్లాలో 20వేల ఎకరాలకు పై గా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోకపోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగి పోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లా సాగు భూమి విస్తీర్ణం 5 లక్ష ల 71 వేల ఎకరాలు కాగా ఈ సారి 3లక్షల 95వేల 200 ఎకరాలలో పత్తిపంట సాగయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడా కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయం గా పెరుగనుంది. మూడు నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈసారి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

## రూ.7 కోట్లతో ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి...

సాయంత్రం ధర్వేశిపురం పర్వతగిరి కొమ్మరిగూడెం మంచినీళ్లబావి గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో పరశురాముడు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. నేడు అమ్మవారిని మంత్రి వెంక ట్‌రెడ్డి దర్శించుకునిప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయాన్ని రూ.7 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆలయ వద్ద సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, బ్రిడ్జినిర్మించడం జరిగిందన్నారు. దాంతో పాటు ఆలయం వద్ద కల్యాణ మండపం ఏర్పాటుతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీదేవి వెంకట్‌రెడ్డి, ఆలయ ఈఓ జిల్లాపల్లి జయరామయ్య, ఆలయ మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, ఆలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రన్న గౌడ్, నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ పెద్దారెడ్డి, అర్చకులు శ్రావణ్‌కుమార్, మల్లాచారి, దామోదర్, ఫణికుమార్ పాల్గొన్నారు.

# రోహిణి తర్వాత మాడు పగులుతోంది..



పగటి వేళ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ లో పగటి ఉష్ణోగ్రతలు నలభై డిగ్రీలు దాటే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్టంగా రెండు నుంచి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని తెలిపింది. నైరుతి రుతుపవనాలు చిన్న బ్రేక్ తీసుకున్నట్లు కనపడుతుంది. మళ్లీ రెండు తెలుగు రాష్ట్రాలు వేడెక్కాయి. దక్షిణ భారతదేశంతో పాటు ఈశాన్య రాష్ట్రాల వద్ద నైరుతి రుతుపవనాల కదలికలు ఆగిపోయినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ప్రభావంతో పగటి వేళ గరిష్టంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, ప్రజలు

మొదటిపేజీ తరువాయి...

అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండమే నైరుతి రుతుపవనాల కదలికలు నిలిచిపోయినట్లు వాతావరణ కేంద్ర తెలిపింది. ... అందువల్లనే పొడిగాలులతో పాటు ఉక్కపోత ఎక్కువగా ఉంటుంది. అయితే మరో వారం రోజుల పాటు ఇలాంటి పరిస్థితులుం టాయని వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలోనూ అనేక ప్రాంతాల్లో నలభై డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ప్రధానంగా నల్లగొండ, ఖమ్మం, మహబూబ్ నగర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రాంతాల్లో అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పింది. అయితే కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడతాయని కూడా వాతావరణ కేంద్రం తెలిపింది. పగటి వేళ గరిష్ట ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు సాయంత్రానికి చిరుజల్లులు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో విద్యుత్తు వాడకం పెరిగింది. ఏసీ, ఫ్యాన్ల వాడకం కూడా గత మూడు రోజుల నుంచి పెరగిందని ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు.

# నిర్వహణ లోపమే..!



క్రికెట్ ప్రపంచంలో పెనువిషాదం. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) విజయోత్సవం జనాల ప్రాణాలు తీసిన దురదృష్టకర దుర్ఘటన. ఐపిఎల్ ఫైనల్‌లో టైటిల్ సాధించిన ఆర్‌సిబి టీంను సన్మానించేందుకు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియాన్ని బుధవారం అట్టహాసంగా ముస్తాబు చేయగా, అక్కడికి లక్షలాదిగా అభిమానులు, ప్రజలు ముంచెత్తడంతో భారీగా తొక్కిసలాట జరిగి 11 మంది నిష్కారణంగా బలి కావడం మానవమాత్రులెవరినైనా కలచివేస్తుంది. మరణించిన వారిలో ఆరుగురు పురుషులు కాగా ఐదుగురు మహిళలు. దిగ్భ్రాంతిగొలిపే విషయం చనిపోయిన వారిలో తొమ్మిది మంది ఇరవై ఏళ్ల లోపు నవ యువకులే కావడం. తోపులాటలో 50 మంది వరకు తీవ్రంగా గాయపడగా, 400 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నది కర్ణాటక ప్రభుత్వ లెక్క. ఈ సంఘటనపై సర్కారు మెజిస్టీరియల్ ఎంక్వయిరీకి ఆదేశించింది. నగర పోలీస్ కమిషనర్ సహా కొందరు కీలక అధికారులను సస్పెండ్ చేసింది. సిఎం సిద్దరామయ్య రాజకీయ కార్యదర్శిపై కూడా వేటు పడింది. ఇంటిలిజెన్స్ చీఫ్‌తో పాటు పలువురు కీలక పోలీసు అధికారులను బదిలీ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఆర్‌సిబి, రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కొందరిని అరెస్టులు చేసింది. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, పరిహారాలు సరేసరి.తొక్కిసలాట దృశ్యాలను చూస్తే నిర్వహణ, భద్రతా వైఫల్యాలు, నిఘా లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఘటన తీవ్రత రీత్యా రాష్ట్ర హైకోర్టు సైతం సూమోటోగా స్వీకరించి గురువారం తక్షణ విచారణ ప్రారంభించి సంధించిన ప్రశ్నలు ఈవెంట్ నిర్వహణలో లోపాలను ప్రాథమికంగా నిర్ధారించేవిగా ఉన్నాయి. వాటిలో కొన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈ నెల 10 కల్లా సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని న్యాయస్థానం అదేశించింది. అసలు ఎవరు ఆర్‌సిబి బృందాన్ని సన్మానించాలనుకున్నారో తెలియాలి. మంగళవారం రాత్రి అహ్మదాబాద్‌లో మ్యాచ్ ముగియగా ఆర్‌సిబి ప్లేయర్స్ టీం మర్నాడు మధ్యాహ్నం 2.45 గంటలకల్లా బెంగళూరుకు తరలి వెళ్లింది. విధాన సౌధలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున గవర్నర్, ముఖ్యమంత్రి, డిప్యూటి సిఎం టీంను సన్మానించారు. సాయంత్రం ఆరుగంటలకు చిన్నస్వామి స్టేడియంలో ప్రజల సమక్షంలో విజయోత్సవాలకు ప్లాన్ జరిగింది. విధాన సౌధకు సదరు స్టేడియం అర కిలోమీటరు దూరం ఉంటుందంతే. స్టేడియం కెపాసిటీ 35 వేలు కాగా స్టేడియం వెలుపల మూడు లక్షల మంది వరకు చేరారని అంచనా. లోపల విజయోత్సవాలు జరుగుతున్న సమయంలోనే బయట జనం హాహాకారాలు మిన్నంటాయి. అంత మంది వస్తారని ఊహించలేదని ప్రభుత్వం, నిర్వాహకులు చెప్పడం నప్పదు. జనాల, అభిమానుల భావోద్వేగాలను అంచనా వేసి ఆ మేరకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, నిర్వాహకులది. కనీసం ఫస్ట్ ఎయిడ్ కూడా కొన్ని గంటలపాటు లభించలేదంటున్న బాధితుల అచేతన స్థితినిబట్టే అక్కడి సౌకర్యాలను దౌర్భాగ్యమేంటో ఊహించవచ్చు.నయా ఉదారవాద విధానాల పర్యవసానంగా వచ్చింది ఐపిఎల్. ఫక్తు వ్యాపార క్రీడ. రానురాను స్పాన్సర్స్, దిగ్గజ కంపెనీల జోక్యానికి హద్దు పద్దు లేకుండా పోయింది. తమకు నచ్చిన ఆటగాళ్లను కొనుక్కొని టీంలు చేసి ఆడించడం, దీనిపై వందల వేల కోట్ల రూపాయల వ్యాపారం జరగడం గ్యాంబ్లింగ్‌ను తలపిస్తుంది. నీతి నియమాలు క్రీడా స్ఫూర్తి మచ్చుకైనా కనిపించవు. కనిపించేదంతా వ్యాపారం, లాభాలు, జూదమే. ఐపిఎల్ మ్యాచ్‌లకు కల్పించే ప్రచారం అంతా ఇంతా కాదు. యువత ఆ వైపు ఆకర్షితమవుతోంది. వారి భావోద్వేగాలను కంపెనీలు ఎంచక్కా క్యాష్ చేసుకుంటున్నాయి. ఆ ధోరణే ఛాంపియన్ సాధించిన ఆర్‌సిబి టీంను తక్షణం సన్మానిం చాలన్న, విజయోత్సవాలు నిర్వహించాలన్న లక్ష్యానికి హేతువుగా ఉంది. ఈ హడావుడే కనీస ఏర్పాట్లు, భద్రతాచర్యలు చేపట్టనీకుండా చేశాయి. వేడిలో వేడిగా విజయోత్సవాలపైనా నాలుగు కాసులు సంపాదించుకునే రంధి ఒక్కటే కనిపిస్తుంది. చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట మరణాలకు ఈవెంట్ మేనేజ్‌మెంట్, ఆర్‌సిబి, రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్‌ను రూపొందించి అమలు చేయాలి.

## నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

### 28 డివిజన్లో ఉగడ్ నిర్మాణ పనులు ప్రారంభం

### రామగుండం శాసనసభ్యులు ఎం రాజ్ రాజ్ ఠాకూర్

పెద్దపల్లి జిల్లా : నిరంతర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ 28 డివిజన్‌లోని వినోభా నగర్ లో ఎస్ డి ఎఫ్ స్పెషల్ ఫండ్ ఐదు లక్షలతో ఉగడ్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ నిధులతో పాటు స్థానిక పరిశ్రమల సహకారంతో గోదావరిఖని పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.



## నేడు తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్ : ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ పెద్దలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం .. దీంతో రేపే కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేతలు అంటున్నారు.. ఇప్పటికే గవర్నర్ రేపు అందుబాటులో ఉండాల్సిందిగా ప్రభుత్వం గవర్నర్ కార్యదర్శికి సమాచారం ఇచ్చింది. ఇక హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కొత్త మంత్రుల ఎంపిక కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీనియర్ మంత్రులతో, టిపిసిసి అధ్యక్షుడితో మంతనాలు జరుపుతున్నారు.. ఇదే విషయంపై శుక్రవారం నాడు రేవంత్ తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ తో రెండు గంటల పాటు చర్చలు జరిపారు.. హైకమాండ్ మంత్రి వర్గ విస్తరణపై తెలిపిన అభిప్రాయాలను రేవంత్ తో మీనాక్షి పంచుకున్నారు.. ఇక రేవంత్ మంత్రి వర్గంలో ఆరుగురికి చోటు ఉండగా ప్రస్తుత విస్తరణలో ముగ్గురికి లేదా నలుగురికి అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం .. కొత్త మంత్రి వర్గంలో రెడ్డి, ఎస్సీ, బిసి, మైనార్టీలకు చోటు దక్కవచ్చని అంటున్నారు.. దీనిపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

## జూలై నెలలో కొత్త మున్సిపాల్టీ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి...

అంతకు ముందు 12,769 పంచాయతీలు ఉండేవి. జిల్లాకో జిల్లా పరిషత్తు ఉంటుంది కాబట్టి, తెలంగాణలోని 33 జిల్లాలకు గాను 33 జిల్లా పరిషత్తులు ఉంటాయి. వీటి పాలనా ప్రతినిధులుగా 33 మంది జెడ్పీటీసీలు ఉన్నారు.తెలంగాణలో 620 మండలాలు ఉన్నాయి. వీటికి మండల పరిషత్తు ఉంటుంది. వీటికి పాలనా ప్రతినిధులుగా 620 ఎంపీటీసీలు ఉన్నారు. తెలంగాణలో కొత్తగా 12 మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారు. వీటికి కలుపుకుంటే 153కు పెరుగుతుంది. ప్రస్తుతం 131 మున్సిపాలిటీలు ఉన్నాయి.తెలంగాణలో కొత్తగా ఏర్పడిన/ప్రతిపాదించబడిన మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీల వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి. ఈ వివరాలు ఇటీవల వచ్చిన వార్తలు మరియు ప్రభుత్వ ప్రకటనల ఆధారంగా ఉన్నాయి, కొన్నింటికి సంబంధించిన తుది నోటిఫికేషన్లు ఇంకా వెలువడాల్సి ఉండవచ్చు.కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఇవే: తెలంగాణలో ప్రస్తుతం 13 కార్పొరేషన్లు ఉండగా, కొత్తగా మూడు మున్సిపాలిటీలను కార్పొరేషన్ హోదాకు అప్‌గ్రేడ్ చేశారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా, మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా, కొత్తగూ డెం మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. కొత్తగూడెం కార్పొరేషన్‌గా పాల్వంచ మున్సిపాలిటీ, సుజాత్ నగర్ మండలంలోని కొన్ని పంచాయతీలను విలీనం చేసే ప్రక్రియ కొనసా గుతోంది. కొత్తగూడెం కార్పొరేషన్ ప్రక్రియ దాదాపు పూర్తయినట్లేనని అధికారులు చెబుతున్నారు. ఇక మంచిర్యాల, మహబూబ్‌నగర్ కార్పొరేషన్ల ఏర్పాటు పనులు వేగంగా సాగుతున్నాయి.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఝరి (మోడీ )లో అవగాహన సదస్సులో ఎస్సై మధుకర్**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి07:** రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్,ఐ ఎన్.మధుకర్ అన్నారు. శనివారం మండలంలోని ఝరి (మోడీ) గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సైబర్ నేరాల పై అవగాహన సదస్సులో పాల్గొనే మాట్లాడారు. సైబర్ నేరాల పై అవగాహన పెంచుకొని, మరికొందరికి అవగాహన కల్పించాలన్నారు. చదువుకున్న వాళ్ళు సైతం ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతుండడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. కొరియర్ పేరుతో వోసాలు జరుగుతున్నాయని తెలిపారు. డిజిటల్ అరెస్టులు, ఓటిపి మోసాలు, లక్ష పెట్టుబడి పెట్టండి కోటి రూపాయల పొందండి, వీడియో కాల్స్ చేసి వీడియోలను స్క్రీన్ షాట్ టీసి బ్లాక్ మెయిల్ చేయడం మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. స్మార్ట్ ఫోన్లు మంచి కోసం ఉపయోగిస్తే జీవితం సాఫీగా ఉ ంటుందన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ ఫోటోలకు ఆకర్షితులై మోసపోకూడదు అన్నారు. ఎవరైనా సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోతే 1930 కి డైయల్ చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి సైబర్ నేరాలకు ఎక్కువగా పాల్పడుతున్నారని తెలిపారు. బ్యాంక్ ఖాతాలకు స్ట్రాంగ్ పాస్వర్డు లను సెట్ చేసుకొని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామంలో యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. సాంఘిక కార్యక్రమాలు , గ్రామాల్లో గొడవలు సృష్టించిన ఒక సమాచారం అందించాలన్నారు.అనంతరం గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్ ను అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పిటీసి సెడ్మకి ధృపత బాయి, కాంగ్రెస్ నాయకులు ఆత్రం లక్ష్మణ్ రావు, రాజు తదితరులు పాల్గోన్నారు.

# టిఎన్జీవో ఆధ్వర్యంలో చంద్రమౌళి కి ఘన నివాళులు



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 07:** జిల్లాలోని జన్నారం మండలం ఇందనపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ, ఇటీవల మరణించిన ఎర్రోజుల చంద్రమౌళి కి టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం జగిత్యాలలో నిర్వహించిన చంద్రమౌళి దశదిన కర్మ కార్యక్రమానికి వారు హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరుచాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం చంద్రమౌళి కుటుంబ సభ్యులు పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చంద్రమౌళి కుటుంబ సభ్యులకు యూనియన్ పరంగా, ప్రభుత్వ పరంగా కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు సంద అశోక్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, సంఘం కేంద్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, మంచిర్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, తెలంగాణ పంచాయతీ కార్యదర్శులు సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు సందిల బలరాం, జాయింట్ కార్యదర్శి సత్యనారాయణ, టీపిఎస్ఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పూదరి నరేందర్, టిఎన్జీవో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, సభ్యులు దివాకర్ లు పాల్గోన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికులు



మణుగూరు జూన్ 07 : బీసింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేసి ఇటీవల గుండెపోటుతో చనిపోయిన రైల్వే స్టేషన్ తోగూడెం వాసి కొమ్ము నరసింహారావు (60) కుటుంబానికి సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికులు ఆరు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.నరసింహారావు కుమారుడు కొమ్ము గణేష్ కి శనివారం నాడు అట్టి నగదు అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంగోత్ మంగీలాల్, కుంట రవి లు మాట్లాడుతూ నరసింహారావు మృతి తీరనిలోటని ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేయడంతో పాటు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని పాటించారు ఈ కార్యక్రమంలో రైల్వే కాంటాక్ట్ కార్మికులు కే గురుమూర్తి,గోవిందుల నాగేశ్వరరావు గోవింద శ్రీనివాసరావు, గోవింద వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# యూట్యూబర్ వెంకటేష్ అరెస్ట్



**జననినాదం,తిర్యాణి07:** గత నాలుగు రోజుల క్రితం దేశ ప్రధాని నరేంద్ర మోడీ మరియు బిఎస్ఎన్ఎల్ టవర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తిర్యాణి మండలంలోని మంగి పంచాయతీ పరిధిలోని పాతగూడ కు చెందిన యూట్యూబ్ వెంకటేష్ ను శనివారం చింతపల్లి చౌరస్తాలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దేశ ప్రధాని తో పాటు బిఎస్ఎన్ఎల్ టవర్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని అందిన ఫిర్యాదు మేరకు యూట్యూబ్ వెంకటేష్ ను అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. అతని ఫోన్ సీజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసి మనోభావాలను కించపరిచే విధంగా ఎవరు ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐ తో పాటు కానిస్టేబుల్ శంకర్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు



జననినాదం,తాండూర్ : తాండూర్ మండలంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.. ఐబి, తాండూర్ తదితర ఏరియాలోని మసీదుల్లో నమాజులు చేసిన ముస్లింలు ఒకరికొకరు బక్రీద్ పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. హిందూ ముస్లిం భాయి భాయి అని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగానికి బక్రీద్ పండుగ ప్రతీక అని ముస్లిం సోదరులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా, ఎంపిటిసి సిరంగి శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల్ యూత్ అధ్యక్షుడు పెట్టెం విష్ణు కళ్యాణ్,మైనార్టీ నాయకులు జుబైర్,ఆదాం ఖాన్,సర్వర్,లు తదితరులు పాల్గొన్నారు.

# దోమలు పరార్!



వర్షాకాలం మొదలు కాబోతున్నది. వర్షాలతోపాటే దోమల బెడద పెరగనున్నది. వాటితో వ్యాధుల ముప్పు కూడా రాబోతున్నది. ఈ క్రమంలో బాల్కనీ, టెర్రస్‌పై కొన్నిరకాల మొక్కలను పెంచుకుంటే.. దోమలతో ఇబ్బంది తప్పుతుంది.వేప: ఎన్నో ఔషధ గుణాలు కలిగిన వేప.. సహజసిద్ధమైన పురుగుమందుగా పనిచేస్తుంది. ఇప్పటికీ ఊళ్లలో దోమలు, క్రిమికీటకాలను తరిమేసేందుకు వేపాకులను కాల్చి.. పొగబెడుతుంటారు. వేపనూనెతోనూ దోమలను తరిమికొట్టొచ్చు. కాబట్టి, మీ పెరటి తోటలో ఓ వేప మొక్కను నాటండి. ఇప్పుడు 'బోన్సాయ్' రూపంలోనూ వేప చెట్లు పెరుగుతున్నాయి. వాటిని బాల్కనీలో పెంచుకోండి.లావెండర్: ఈ మొక్కల వాసన చాలా ఘాటుగా ఉంటుంది. దోమలను తరిమేస్తుంది. ఇంటి గుమ్మం, కిటికీల దగ్గర లావెండర్ మొక్కలను పెంచితే.. ఇంటికి కొత్త అందం రావడంతోపాటు దోమల బాధ కూడా తప్పుతుంది.తులసి: వీటి ఆకుల నుంచి సుగంధమైన, ఘాటు వాసనలు వస్తాయి. ఇవి మనిషికి ఆరోగ్యాన్ని అందిస్తే.. దోమలకు అసహ్యంగా ఉంటాయి. అందుకే.. తులసి మొక్క ఉన్నచోట దోమలు వృద్ధిచెందవు. ఓ తులసి మొక్క పెంచడం వల్ల.. ఇల్లు మొత్తం ఔషధ గుణాలతో కూడిన గాలి వ్యాపిస్తుంది. ఆరోగ్యానికీ మేలుచేస్తుంది.బంతి మొక్క: ఈ మొక్క నుంచి వచ్చే ఘాటు వాసనలు కూడా.. దోమల నిరోధకంగా పనిచేస్తాయి. దోమల మందుల్లోనూ బంతిపూల తైలాలను వాడతారు. అందుకే ఇంట్లో బంతి మొక్క పెంచడం చాలా ఉపయోగకరం.నిమ్మగడ్డి: దోమలను తరిమికొట్టడంలో నిమ్మగడ్డి అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే 'సిట్రోనెల్ల ఆయిల్'.. దోమల నివారణలో ముందుంటుంది. అందుకే.. దోమల మందుల్లోనూ ఈ నూనెను వాడుతారు. ఈ మొక్క ఆకులను కొద్దిగా నూరి.. ఆ వాసన ఇంట్లో వ్యాపించేలా చేస్తే.. దోమలు పారిపోతాయి.

# పంచాయతీ పోరు పై ఉత్కంఠ

**ముందు పంచాయతీ ఎన్నికలా, పరిషత్ ఎన్నికలా?**
**కేబినెట్ సమావేశంలో ఏ నిర్ణయం తీసుకోని ప్రభుత్వం**
**15న జరగనున్న కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయం**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి07:** స్థానిక సంస్థల ఎన్నికలపై ఉత్కంఠ నెలకొన్నది. ఏడాది కాలంగా ఇప్పుడు, అప్పుడు అని ఊరిస్తూ వస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు,మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తున్నది. ఈ ఎన్నికల్లో ముందు పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తారా,మండల,జిల్లా పరిషత్ ఎన్నికలను నిర్వహిస్తారా అనే విషయమై డైలామా నెలకొన్నది. గురువారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుం టుందని అంతా వేచి చూశారు. కానీ ఆ సమావేశంలో దీని గురించి చర్చించ లేదని తెలుస్తున్నది. ఈనెల 15న జరిగే ప్రత్యేక కేబినెట్ సమావేశంలో స్థానిక ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు కనబడుతున్నాయి. బీసీ రిజర్వేషన్లపై ఎటూ నిర్ణయం తేలక పోవడంతో ఈ ఎన్నికలు జరగడం లేదు. దీంతో స్థానిక సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయి. ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నప్పటికీ, అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. రావాల్సిన నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావడం లేదు.

**ప్రత్యేక అధికారుల పాలనలోనే స్థానిక సంస్థలు..**

గ్రామ పంచాయతీల పాలక వర్గాల పదవీ కాలం గత ఏడాది ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ముగిసింది. ఆ వెంటనే ఎన్నికలు నిర్వహించాల్సిన ప్రభుత్వం నిర్వ హించకుండా ప్రత్యేక అధికారుల పాలన తీసుక వచ్చింది. ఏడాదిన్నర గడుస్తున్నా కూడా ఎన్నికలు నిర్వహించడం లేదు. జూన్, జులై మాసంలో మండల, జిల్లా పరిషత్ పాలకవర్గాలు, ఈ ఏడాది జనవరి



నెలాఖరుతో మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన తీసుకవచ్చారు. ప్రాథమిక సహకార సంఘాల పదవీ కాలం కూడా ముగియడంతో పాలక వర్గాల పదవీ కాలాన్ని ఆరు నెలలపాటు పొడిగించారు. స్థానిక సం స్థల ఎన్నికలను సకాలంలో నిర్వహించక పోవడంతో ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**రిజర్వేషన్ల వల్లనే ఆలస్యం..**

ఏడాదిన్నర క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన చేపడతా మని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది అక్టోబర్, నవంబర్‌లో కుల గణన చేపట్టింది. రాష్ట్రంలో అత్యధికంగా బీసీ కులాలకు చెందిన వాళ్లే ఉన్నారని తేలింది. ఈ కులగణన వల్ల ఎన్నికలు ఆలస్యం అయ్యాయి. అలాగే దీనిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టబద్ధత తీసుకవచ్చారు. రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయాల పరంగా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. దానిపై కేంద్ర ప్రభుత్వం ఇంకా ఆమోదం తెలపలేదు. జనాభా లెక్కలతో పాటు కుల గణన చేస్తామని ప్రకటించింది. చట్టపరంగా బీసీలకు ఇప్పట్లో 42 శాతం రిజర్వేషన్లు దక్కే అవకాశాలు న్నాయి. అప్పటి వరకు ఎన్నికల నిర్వహణ ఆపితే ప్రభుత్వంపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చే అవకాశా లున్నాయి, పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నది. ఈ నెల 15వ తేదీన జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో మంత్రులు కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. అప్పటి వరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందు పంచాయతీ ఎన్నికలా, మండల జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తారా అనే విషయమై వివిధ రాజకీయ పార్టీల నేతల్లో నెలకొన్న ఉత్కంఠ వీడేలా లేదు.

# ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలి



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి07:** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని మండల అధికారి ఆడే ప్రకాష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో, సాంగ్వి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన కొనసాగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో అర్హత లేని ఉపాధ్యాయులచే విద్యా బోధన కొనసాగుతుందని తల్లిదండ్రులు గమనించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల కోసం అనేక సదుపాయాలు కల్పిస్తున్న అన్నారు. ప్రభుత్వం అందజేసే పుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోటుబుక్కులు ఉచితంగా అందజేస్తుందన్నారు. పిల్లలకు అన్ని రకాల సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న నేపథ్యంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తోడుపాటున అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఉ పాధ్యాయుడు వారి వారి గ్రామాల్లో ప్రభుత్వ విద్య పై ప్రచారం నిర్వహించి విద్యార్థుల సంఖ్య పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ బడి బాట కార్యక్రమం లో స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ 2వ రోజు బడిబాట



జయశంకర్ భూపాలపల్లి, జూన్ 7: ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం రెండవ రోజు శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగేడు %ఐ% మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జంగేడు ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు 551/600 సాధించిన విద్యార్థి కె. అజయ్ ను సన్మానించారు, అనంతరం వారు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్య ఆరోగ్యం న్యూట్రిషన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని ప్రభుత్వ వసతి గృహాలు పాఠశాలలు విద్యాసంస్థలలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వాటి యొక్క ప్రాముఖ్యత క్షేత్రస్థాయిలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఈ అంశాలపై శ్రద్ధ పెట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను అందించాలని సూచించారు, బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న నూతన సాంకేతిక విద్య, క్రీడా, సాంస్కృతిక తదితర అంశాలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసిందని తెలిపారు, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని ప్రచారంతోపాటు బాధ్యతాయుతంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, ప్రతి ఒక్కరూ స్వయం సహాయక బృందాలు,మెప్మా తదితర మహిళా సంఘాలు వారి యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరారు, ప్రభుత్వ సూచించిన ప్రకారం జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ బడుల్లో చేరే పిల్లల హాజరు శాతం పెంచాలని ఆయన కోరారు, అనంతరం ఉపాధ్యాయులు చేపట్టిన ఇంటింటి బడి ఈడు పిల్లలను గుర్తించే కార్యక్రమంలో పాల్గొని బడి ఈడు పిల్లలు మరియు గ్రామస్తులతో చదువు యొక్క ఆవశ్యకత గురించి మాట్లాడారు విద్యార్థులను చదువు వైపు మళ్ళించే విధంగా చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అజ్మీర దేవా, జిల్లా సామాజిక సమన్వయకర్త సామల రమేష్, క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, ప్రణాళిక సమన్వయకర్త దుప్పటి రాజగోపాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగేడు ప్రధానోపాధ్యాయులు అశోక్ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్వయం సహాయక బృందాలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు, విద్యావంతులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ సముద్ర దినోత్సవం




ప్రతి సంవత్సరం జూన్ 8న ప్రపంచవ్యాప్తంగా సముద్ర దినోత్సవాన్ని నిర్వహిస్తారు. సముద్ర రక్షణ గురించి ప్రజల్లో అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1992లో బ్రెజిల్ లోని రియో డి జనీరోలో జరిగిన ధరిత్రి సదస్సులో సముద్రాలమీద కూడా అవగాహన పెంచడంకోసం ప్రతి ఏటా సముద్ర దినోత్సవం జరపాలని కెనడా ప్రతిపాదించగా, దాని ప్రకారం కొన్ని ఐరోపా దేశాలు నామమాత్రంగానే సాగర దినోత్సవాన్ని నిర్వహించాయి. 2005లో సునామీ వచ్చినపుడు జరిగిన అనర్థాలను దృష్టిలో ఉంచుకొని ఐక్యరాజ్యసమితి 2008, జూన్ 8న తొలిసారిగా ప్రపంచ సముద్ర దినోత్సవాన్ని నిర్వహించింది. సముద్రంలో దొరికే వివిధ రకాల వస్తువుల సేకరణ, బీచ్, ఒడ్డును కాపాడుకోవడం, స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి బీచ్‌ను శుభ్రం చేయడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశం, ప్రతి ఒక్క దేశం, ప్రతి ఒక్కరూ సాగరశాస్త్రానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని పెంచుకోవడం, సముద్రాలను కాపాడుకునే దిశగా ప్రపంచ దేశాలు తమ విధానాలు నిర్ణయించుకోవడం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు.

## సమయపాలన ముఖ్యం !

తిరుమల, : భిష్యత్ కోసం చేసే ఆలోచనలు ఫలించాలంటే కార్యాచరణ కూడా ముఖ్యం. గాలిలో దీపం పెట్టి దేవుడా అంటే కుదరదు. ఒక్కోసారి ప్రణాళికులు విఫలం అవుతుంటాయి. అలాగని అధైర్య పడవద్దు. పదేపదే ప్రయత్నాలు చేయడం కూడా మానవద్దు. భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలు పరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలనుకొంటే ఆ శుభకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శుభకరం. ఈ క్షణం ఎలా ఉపయోగించుకొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావాలి. కానీ ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచిపోతుంది. గంటలు గడచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే! అందువల్ల సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. సమయపానల మన ప్రణాళికలో భాగం కావాలి.

# ఆదిమ భాషలకు అక్షరాలు సృష్టించారు!



చదువు.. మనిషిని ఉన్నతీకరించాలి. అప్పుడే సమాజంలో కులం పేరుతో, జాతి పేరుతో జరుగుతున్న వివక్ష మాయమవుతుంది. ఇప్పుడు మనం మోడరన్ ఆటవిక సమాజంలో ఉన్నాం. ఇక్కడ ఏళ్లకు ఏళ్లుగా వివక్ష రాజ్య మేలుతోంది. ఎన్నాళ్లీ పరిస్థితి? ఆ పరిస్థితి మారాలన్నదే నా ఆకాంక్ష. నేను నడిచిన ఈ దారి ఇంతకు ముందు నాలాంటి ఎందరో నడిచినదే. ఈ దారంతా వివక్షతో నిండి పోయింది. ఇప్పుడు నేను సాధించిన ఈ విజయం నాకు సంతోషంగానూ, బాధ గానూ ఉంది' అంటున్నారు రాజమహేంద్ర వరం నన్నయ్య యూనివర్శిటీ ఉపసంచాల కులు (వి.సి) ఎస్.ప్రసన్న శ్రీ. ఆమె మాటల్లో ఇంత ఆవేదన పలకడం వెనుక బలమైన కారణం ఉంది. ఆమె గిరిజన మహిళ. 'మీకు చదువెందుకు దండగ' అన్న సమాజం, తల ఎత్తి చూసేంత ఉన్నత స్థాయికి రావడం వెనుక ఆమె చేసిన కృషి వెలకట్టలేనిది. ఆదిమ భాషలకు లిపిని రూపొందించి, ఆమె ఎన్నో పురస్కారాలు అందుకున్నారు.

ప్రసన్న శ్రీ అమ్మమ్మ గారి ఊరు గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలంలోని సీతానగరం. తండ్రి ఊరు స్టువర్టుపురం. తాత వీరేశం పంతులు స్టువర్టుపురం స్కూల్లో హెడ్‌మాస్టారు. ప్రసాదరావు, వసుంధర దంపతుల ముగ్గురు బిడ్డల్లో ప్రసన్న తొలి సంతానం. ప్రసాదరావు రైల్వేలో వైద్యాధికారిగా పనిచేసేవారు. ఉద్యోగరీత్యా ఆయన 15 ఏళ్లకే సొంత ఊరు వదిలిపెట్టారు. చిన్నప్పటి నుండి చదువులో చురుకుగా ఉండే ప్రసన్న మేడమ్ ప్రాథమిక విద్య బీహార్, కలకత్తా, మహారాష్ట్ర వంటి వివిధ రాష్ట్రాల్లో సాగింది. విజయవాడ పూర్ణానంద పేట రైల్వే స్కూల్లో ఉన్నతవిద్య అభ్యసించారు. ఆ తరువాత చిట్టినగర్ కేబీఎన్ కాలేజీలో ఇంటర్ చదివారు. మాంటిస్సోరీ కాలేజీలోడిగ్రీ పూర్తవ్వడంతోనే తెలంగాణలోబ్యాంకుఉద్యోగం వచ్చిం ది. కానీ తల్లి వసుంధర ప్రోత్సాహంతో మరింత ఉజ్వల భవిష్యత్తు కోసం ఆంధ్రా యూనివర్శిటీలో ఎంఎ ఇంగ్లీష్ లిటరేచర్ పూర్తిచేశారు.తరువాత తిరుపతి శ్రీ పద్మావతి మహిళా యూనివర్శిటీలో 'ఉమెన్ ఇన్ ద నావెల్స్ ఆఫ్ శశిదేశ్‌పాండే'పై పిహెచ్‌డి పూర్తిచేశారు. 1987లో అదే యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం విశాఖ ఆంధ్రా యూనివర్శిటీ ప్రొఫెసర్ బాధ్యతల్లో ఉన్నారు. తాజా నియామాకాల్లో వీసీ పదవికి అర్హత సాధించి రాజమండ్రికి చేరుకున్నారు. ప్రొఫెసర్‌గా 38 ఏళ్లుగా ప్రసన్నశ్రీ సాగించిన ప్రస్థానం చరిత్రలో ఆమె పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా చేసింది. 'చదువు మనిషికి ఒక ఆభరణంలా ఉండాల'ంటారు ప్రసన్న శ్రీ. తనని తాను గుర్తించేలా చదువుకోవాలి. విద్య అర్హత కోసమే కాదు, ఆత్మవిశ్వాసం పెంచేదిగా ఉండాలి. మనిషిని మనిషిగా చూడాలి. చదువుకోవడం తమ ఆలోచనల్లో కూడా రాని సమాజాలు చాలా ఉన్నాయి. ఎక్కడో కొండల్లో, కోనల్లో, అడవుల్లో ఉండే సమూహాలు అవి. అనాదిగా వస్తున్న సంస్కృతిని కాపాడుకుంటూ, సాంప్రదాయాలని గౌరవిస్తూ అక్కడ ఎంతో ఉన్నతంగా జీవిస్తారు. కానీ వారు ఈ బాహ్య ప్రపంచంలోకి వచ్చినప్పుడు ఇక్కడ వారికి సముచిత స్థానం దొరకదు. అసలు వాళ్లని మనుషులుగానే చూడరు. మనిషి రూపంలో ఉన్న జంతువులుగా వాళ్లని లెక్కేస్తారు. వాళ్లు చెప్పేది ఇక్కడి వాళ్లకి అర్థం కాదు. వీళ్లు చెప్పేది వాళ్లకి తెలియదు. తమ గోడు వెల్లబోసుకుంటున్నా ఆ భావాన్ని అర్థం చేసుకునే భాష లేకపోవడమే దీనికంతటికీ కారణం. అందుకే వాళ్ల భాషని సజీవంగా ఉంచాలనుకున్నాను. ఇది పెద్ద సాహసంతో కూడుకున్న పని. ఎంతో కష్టతరమైన ప్రయాణం. ఈ దారిలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాను. అయినా వెనుకడుగు వేయలేదు' అంటున్న ప్రసన్న బగత, గదబ, కొలామి, కోయ, పోర్జ, జాతపు, కోలం, కొండదొర వంటి 19 గిరిజన భాషలకు లిపిని రూపొందించారు. 1957 తరువాత ఆంధ్రప్రదేశ్‌లో యూనివర్శిటీ వీసీగా ఎంపికైన తొలి గిరిజన మహిళ ప్రసన్న శ్రీ. ఫిబ్రవరి 20 గురువారం బాధ్యతలు స్వీకరించిన ఆమె, తనని కలిసేందుకు వస్తున్న వారికి ఒక విన్నపం చేశారు. 'బహుమతులు, లంచాలు ఇచ్చే వాళ్లెవరూ ఇక్కడికి రావద్దు. తీసుకునేవాళ్లు ఇక్కడ ఉండొద్దు. నేనున్నంతవరకు ఆ విధానం కొనసాగుతుంది' అన్నారు.

**బోధన నా పాషన్..:** 'బోధనా వృత్తి నా అభిరుచి. కష్టంగా కాదు, ఇష్టంగా దీన్ని స్వీకరించాను. అమ్మగా ఇంటినే బాగు చేయగలను. టీచర్‌నైతే సమాజాన్ని చైతన్యం చేయగలను. ఆ గురుతర బాధ్యత టీచర్లకే ఉంటుంది. తల్లి తొలి గురువు అయితే టీచర్ సమాజాన్ని పరిచయం చేస్తారు. మంచి, చెడులను విశదపరుస్తారు. పాఠ్యగ్రంథాలతో పాటు జీవితపాఠాలు నేర్పిస్తారు. నేను నా విద్యార్థులకు క్లాసు రూం పాఠాలతో పాటు వివక్షకి వ్యతిరేకంగా సమానత్వ పాఠాలను బోధించాను. చదువు అజ్ఞానాన్ని పారద్రోలి, విజ్ఞానదారులను ఏర్పరుస్తుంది. షెడ్యూల్ కులాలు, తెగలు, గిరిజనులు, ఆదివాసీలు అందరికీ విద్య అందాలి. వారు విజ్ఞానవంతులై బతుకులు బాగు చేసుకోవాలి. అందుకే నేను వాళ్ల భాషని బతికించాను. ఆ భాషని విశ్వ వ్యాపితం చేయడం నా తరువాతి తరం వాళ్లు చేయాల్సిన పని. అది జరిగినప్పుడే నా కృషికి తగిన గుర్తింపు' అంటున్నారు ప్రసన్నశ్రీ.

**మార్గనిర్దేశకులు గురువులు:** విజయవాడలో తన విద్యాభ్యాసం, విద్య నేర్పిన గురువుల గురించి ప్రసన్న శ్రీ ఇప్పటికీ మర్చిపోలేదు. 'కేబిఎన్ కాలేజీలో చదివేటప్పుడు స్టేట్ బెస్ట్ ఉమెన్ స్పీకర్ అవార్డు తీసుకున్నాను. మాంటిస్సోరి కాలేజీలో స్టూడెంట్ యూనియన్ సెక్రటరీగా ఉన్నప్పుడు మాట్లాడడం నేర్చుకున్నాను. కోటేశ్వరమ్మ గారు, సుదర్శన మేడమ్, దేవకీ దేవి నాకు మెంటార్లు. రైల్వే స్కూల్ ప్రిన్సిపల్ సుచరిత మేడమ్, టీచర్లు సాంబమూర్తి మాస్టారు, గోపాలకృష్ణ మాస్టారు నాకు ఇప్పటికీ బాగా గుర్తు. అక్షరాలు నేర్పించిన ఆనందిబాయి మేడమ్‌ని ఎప్పటికీ మర్చిపోను. ఇంటర్‌లో ఫిజిక్స్ మాస్టారు కృష్ణమూర్తి, విజెఎంఆర్, సోమయాజులు నా భవిష్యత్తుని తీర్చిదిద్దినవారిలో ఉన్నారు' అని చెప్పారు.

**అవార్డులు, ప్రశంసలు:** ప్రసన్న శ్రీ రూపొందించిన లిపులకు గూగుల్ కూడా ప్రత్యేక స్థానమిచ్చింది. అంతరిస్తున్న భాషల అట్లాస్‌ని రూపొందించిన భారతీయురాలిగా 2024లో అమెరికా వర్మోంటాలోని ఎన్‌డేంజడ్ ఆల్ఫాబెట్ అనే సంస్థ ప్రకటించిన అవార్డు ప్రసన్న మేడమ్‌కి దక్కింది. దీన్ని సాధించిన ఏకైక భారతీయ మహిళ ఆమె. ఓడిఎ ప్రాజెక్టు యుకెలోని మాంచెస్టర్ యూనివర్శిటీ, ప్రిన్స్‌టన్‌లో ఉన్న అడ్వాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ సెమిటిక్ అండ్ ఆఫ్రో ఏషియాటిక్ స్టడీస్, అలాగే ఆస్ట్రేలియా, జపాన్, యుథోపియా, ఆఫ్ఘనిస్తాన్ నుండి కూడా అవార్డులు, ప్రశంసా పత్రాలు వచ్చాయి. 2022లో భారత ప్రభుత్వం ఆమెని 'నారీశక్తి' అవార్డుతో గౌరవించింది. ఆమె రచించిన 143 పరిశోధనా వ్యాసాలు ప్రచురితమయ్యాయి. 56 పిహెచ్‌డీలు, ఎంఫిల్‌లకు మార్గనిర్దేశం చేశారు. 32 పుస్తకాలు రచించారు.

**చదువే ఆస్తి అన్నాను:** 'మనకు తాతలు సంపాదించిన ఆస్తులు లేవు. చదువే మనకు ఆస్తి' అని పిల్లలకు చెప్పేదాన్ని. ఉద్యోగరీత్యా ఆయన తీరిక లేకుండా గడుపుతుంటే పిల్లలను చదివించడం నా బాధ్యతగా తీసుకున్నాను. ప్రసన్నకి ఎలిమెంటరీ చదువంతా నేనే నేర్పాను. కొత్త విషయాలు నేర్చుకోవడం, పరిశోధించడం తనకి చాలా ఇష్టం. గిరిజన భాషలకి లిపి తయారుచేసేటప్పుడు ఎంతో కష్టపడింది. 'ఎందుకమ్మా అంత కష్టం?' అంటే 'అదే నాకు ఇష్టమమ్మా' అని చెప్పేది. మొదట్లో వాళ్ల నుంచి వ్యతిరేకత ఎదురైంది. నిదానంగా వారు ప్రసన్నని అర్థం చేసుకున్నారు. అప్పుడు తను చాలా సంతోషపడింది. వీసీగా బాధ్యతలు తీసుకున్నదని తెలిసి చాలా సంతోషపడ్డాను. నా బిడ్డ ఈ స్థాయికి వస్తుందని ముందే ఊహించా ను. నా నమ్మకం వమ్ము కాలేదు' అంటున్నారు ప్రసన్న తల్లి వసుంధర. ప్రస్తుతం ఆమె తన స్వగ్రామం సీతానగరంలోనే ఉంటున్నారు.

# పీక్ అవర్స్ లో మిక్సీలు, మోటర్లు వద్దు...

హైదరాబాద్, జూన్ 7: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా.. టీజీఎస్‌పీడీసీఎల్ ఛైర్మన్ ముషారఫ్ ఫరూఖీ విద్యుత్ ఆదా ప్రాముఖ్యతను వివరించారు. ఇది పర్యావరణానికి మేలు చేస్తుందని.. బొగ్గు వాడకం, కార్బన్ ఉద్గారాలు తగ్గిస్తుందని పేర్కొన్నారు. ఎల్ఈడీ లైట్లు, అన్ ప్లగ్ చేయడం ద్వారా ఫాంటమ్ పవర్ తగ్గించవచ్చన్నారు. ఏసీలను 24-26ళీలలో, బీఈఈ రేటింగ్ ఉపకరణాలను వాడాలని సూచించారు. పీక్ అవర్స్‌లో భారీ విద్యుత్ వాడకం తగ్గించి.. సౌర శక్తిని ప్రోత్సహించాలన్నారు. విద్యుత్ ఆదా వల్ల బిల్లులు తగ్గి, కాలుష్యం తగ్గి, సుస్థిర భవిష్యత్తుకు బాట పడుతుందన్నారు.ప్రస్తుత ఆధునిక యుగంలో విద్యుత్ వినియోగం అనివార్యం. అయితే.. దానిని విచక్షణారహితంగా వాడటం వల్ల పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా.. టీజీఎస్‌పీడీసీఎల్ ఛైర్మన్, ఎండీ ముషారఫ్ ఫరూఖీ కీలక సందేశాన్నిచ్చారు. విద్యుత్ ఆదా చేయడం కేవలం బిల్లులు తగ్గించుకోవడం మాత్రమే కాదని, అది పర్యావరణానికి మేలు చేసినట్లేనని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ విషయంలో దృష్టి సారించి, తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.విద్యుత్ ఉత్పత్తికి ప్రధానంగా బొగ్గు వినియోగిస్తుంటాం. విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా బొగ్గు వాడకం తగ్గి, తద్వారా వాతావరణంలోకి వెలువడే కార్బన్ ఉద్గారాల విడుదల గణనీయంగా తగ్గుతుంది. ఇది వాతావరణ మార్పులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడీ లైట్లను వాడాలని ముషారఫ్ ఫరూఖీ సూచించారు. ఎల్ఈడీలు 75 నుంచి 80 శాతం వరకు తక్కువ విద్యుత్తును వినియోగించుకుంటాయని తెలిపారు. మొబైల్ ఛార్జర్‌లు, టీవీలు, మైక్రోవేవ్‌లు, ఇస్త్రీ పెట్టెలు, వాషింగ్ మెషీన్లు, కంప్యూటర్లు వంటి విద్యుత్ ఉపకరణాలు ఉపయోగంలో లేనప్పుడు వాటిని అన్ ప్లగ్ చేయాలని సూచించారు. ఎందుకంటే.. ప్లగ్‌లు పెట్టి ఆన్‌లో ఉంచితే విద్యుత్ ప్రవాహం కొనసాగుతుందని.. దీన్నే 'ఫాంటమ్ పవర్' లేదా 'వ్యాంపైర్ ఎనర్జీ' అని అంటారని వివరించారు.ఏసీలను 24 నుంచి 26 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలోనే వాడాలని.. ఇది విద్యుత్ పొదుపుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే.. రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు వంటి గృహోపకరణాలను కొనుగోలు చేసేటప్పుడు ఫైవ్-స్టార్ లేదా హై-స్టార్ రేటింగ్ ఉన్న బీఈఈ (బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియెన్సీ) ఉపకరణాలను ఎంచుకోవాలని సలహా ఇచ్చారు.సంప్రదాయ విద్యుత్ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి సోలార్ వాటర్ హీటర్లు లేదా రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం దీర్ఘకాలికంగా ప్రయోజనకరమని అన్నారు. పగటిపూట సహజ కాంతి, గాలి ప్రసరణ (వెంటిలేషన్)ను సరిగ్గా ఉపయోగించుకోవడం ద్వారా లైట్లు, ఫ్యాన్‌ల అవసరం తగ్గుతుందని సూచించారు. మోటార్లు, మిక్సీలు, గ్రైండర్లు వంటి అధిక విద్యుత్ వినియోగించే ఉపకరణాలను పీక్ అవర్స్‌లో (ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు) వినియోగించొద్దని ఆయన తెలిపారు. ఈ సమయాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా పూర్తి సామర్థ్యంతో జరగక.. అదనంగా విద్యుత్ అవసరమవుతుందని వివరించారు. మైక్రో ఓవెన్‌ను తరచుగా తెరవొద్దని.. ఒకసారి తెరిస్తే ఓవెన్ నుంచి 250 డిగ్రీల వేడి వృథా అవుతుందని పేర్కొన్నారు. వార్మ్ స్విచ్ ఉన్న రైస్ కుక్కర్‌ను వాడితే 30 శాతం విద్యుత్ ఆదా అవుతుందని సూచించారు.విద్యుత్ ఆదా చేయడం వల్ల వ్యక్తిగతంగా విద్యుత్ బిల్లులు తగ్గుతాయి. తద్వారా కుటుంబ ఆర్థిక భారం తగ్గుతుంది. సామూహికంగా చూస్తే.. ఇది జాతీయ ఇంధన భద్రతకు దోహదపడుతుంది. విద్యుత్ ఉత్పత్తికి వాడే బొగ్గు తగ్గుతుంది కాబట్టి.. పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది. వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ తగ్గడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ప్రభావాన్ని తగ్గించవచ్చు. ఇది సుస్థిర అభివృద్ధికి.. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి మార్గం సుగమం చేస్తుంది. ప్రతి చిన్న పొదుపు కూడా ఒక పెద్ద మార్పునకు నాంది పలుకుతుందని గుర్తుంచుకోవాలి

## కాంక్రీట్ పిక్కలో మృతదేహం

పెందుర్తి: పెందుర్తి మండలం లో దారుణం జరిగంది. ముదపాక జగనన్న కాలనీలోఇంటి నిర్మాణం కోసం వేసిన కాంక్రీట్ పిక్క కుప్పలో వ్యక్తి మృతదేహం లభ్యం అయింది.జగనన్న కాలనీ నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో కాంక్రీట్ పిక్క కుప్పలో మృతదేహం లభ్యం కాగ, పెందుర్తి పోలీసులు క్లూస్ టీం ఘటనా స్థలం చేరుకున్నారు. మృతుడు విజయనగరం జిల్లా నల్లబంద గ్రామానికి చెందిన పక్కి సూరి (50) గా స్తానికులు గుర్తించారు. సూరి గత మూడు రోజుల నుండి కనబడలేదని స్థానికులు, కుటుంబ సభ్యులు చెబుతున్నారు. శనివారం కాంక్రీట్ పిక్క కుప్ప నుండి దుర్వాసన రావడంతో స్థానికులు జెసిబి ద్వారా పిక్క పై భాగాన్ని తొలగించగా మృతదేహం బయటపడింది.కాంక్రీట్ పిక్క మీద రాత్రి సమయంలో వ్యక్తి పడుకొని ఉంటుండగా లారీతో వెనుక నుండి పిక్కని అన్లోడ్ చేసి ఉండొచ్చన్న అనుమానం వ్యక్తం చేస్తున్నారు స్థానికులు.

# ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం

## సబ్సిడీపై విత్తనాల సరఫరా

గుంటూరు,జూన్7: ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం జరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు ఖరీఫ్ ప్రణాళికలను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. తొలకరి జల్లులు కురవగానే వరిసాగు చేసే పొలాల్లో పచ్చి రొట్టె ఎరువు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ సదస్సులు నిర్వహించి పంటల సాగుపై వ్యవసాయ అధికారులు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీ వ్యవసాయ శాఖ చేపట్టింది. పిల్లి పెసర, జనుము, జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అన్నదాతలు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేస్తున్నారు. తొలకరి జల్లులు కురవగానే సాగు ఆరంభించేందుకు అన్నదాతలు విత్తన సేకరణలో నిమగ్నమయ్యారు. కోటి ఆశలతో రైతులు పంటల సాగుకు సమయత్తమయ్యారు.గత ఏడాది పంటల సాగు ఆశాజనకంగా ఉంది. సకాలంలో వర్షాలు కురవటం, సాగర్ జలాశయం నిండటంతో వరి, పత్తి, మిరప ప్రధాన పంటలు విస్తృతంగా సాగయ్యాయి. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురవాలని రైతులు వరుణుడిని ప్రార్థిస్తున్నారు. రుతుపవనాలు ప్రభావంతో మే నెలాఖరుకే వర్షాలు మొదలయ్యాయి. అయితే మధ్యలో మళ్లీ వారం రోజుల గ్యాప్ వచ్చింది.ఈయేడు భార వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణశాఖ వెల్లడించింది. గత ఏడాది జిల్లా అంతట పంటల సాగు ఆశాజనకంగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాధారణ విస్తీర్ణంలో 90 శాతానికి పైగా ఒక్క ఖరీఫ్‌లో పంటలు సాగు అయ్యాయి. గత ఖరీఫ్‌లో వరి, మిరప సాగు గణనీయంగా పెరిగింది. రబీలో కూడా విస్తృతంగా వరి సాగు చేశారు. పత్తి, అపరాల పంటల సాగు గత ఏడాది గణనీయంగా తగ్గింది. సకాలంలో వర్షాలు కురవటంతో గత ఏడాది జూన్ నెలాఖరుకు పత్తి సాగు ప్రారంభమైంది. ఈ ఏడాది పత్తి, మిరప, వరి విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. వర్షాలు కురవగానే పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఈ పరిస్థితి కానరావడం లేదు. పత్తి, మిరప విత్తనాలు పంపిణీ చేయాలంటే విత్తన ఒప్పందం తప్పనిసరి. ఈ పక్రియ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో విత్తన పంపిణీ జరుగుతుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. వరి విత్తనాలు కూడా పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఏపీ సీడ్స్ వద్ద విత్తన నిల్వలు లేవు. విత్తన డిమాండ్‌పై మండలాల వారీగా వ్యవసాయ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. విత్తన సమస్యలు రైతులను వెంటాడే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విత్తన నిల్వలపై దృష్టి సారించాలి. అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. వీరి ఆత్రుతను విత్తనాలు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. డిమాండ్ ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులు అదే బీటీ విత్తనం కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు.

## ఈ ఏడాది నుంచే విద్యార్థులకు అందుబాటులోకి రానున్న బాలుర గురుకుల పాఠశాల

### గురుకుల పాఠశాలను సందర్శించిన అధికారులు, టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి

బ్రహ్మంగారిమఠం: ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృషితో ఈ విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు తొట్లపల్లె నందలి బాలుర గురుకుల పాఠశాల అందుబాటులోకి రానున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలిపారు శనివారం పలు శాఖలకు సంబంధించిన అధికారులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా గురుకులం బాలుర పాఠశాలలో సందర్శించారు ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ మా ప్రియతమ నేతమైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం మండలం తొట్లపల్లె నందలి డాక్టర్.బి. ఆర్. అంబేద్కర్ మహా గురుకులం బాలురు స్కూల్ ను సందర్శించి అక్కడ చేపట్టవలసిన అభివృద్ధి పనుల కొరకు సంబంధిత అధికారులతో చర్చించామని మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డితెలిపారు. పాఠశాల నందు కావాల్సినటువంటి విద్యుత్ సరఫరా, రోడ్లు, క్రీడా మైదానం మరియు నీటి సౌకర్యం తదితర పనులు వెంటనే ప్రారంభించి ఈ నెల 12 వ తేదీలోపు పూర్తి చేయవలసినదిగా సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే గారుఆదేశించారని ఆయన తెలిపారు ఈకార్యక్రమంలోవిద్యుత్ శాఖ ఉన్నతాధికారులు మైదుకూరు ఏఈ శ్రీకాంత్, బద్వేల్ ఏఈ కుళాయప్ప , పంచాయతీరాజ్ ఏఈ మధు, కాంట్రాక్టర్ సందీప్, ప్రిన్సిపాల్ ఉమ మహేష్ మరియు టీడీపీ నాయకులు నాగయ్య, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

# మితిమీరిన ఉత్సాహం తగ్గాలి



తొక్కిసలాటతో తప్పెవరిది? జనం ఇంతగా ఎగబడుతున్నారేంటి? చదరపు మీటరుకు ఏడుగురు కన్నా ఎక్కువ మంది ఉంటే పరిస్థితి ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. పుష్ప 2 రిలీజ్ సందర్భం గా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి ఒక మహిళ మృతి చెందగా... ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడి ఇప్పటికీ కోలుకో లేదు. ఇక వైకుంఠ ఏకాదశి రోజున తిరుపతిలో తొక్కిసలాట జరిగి టీటీడీ చరిత్రలోనే అతి భారీ ప్రాణ నష్టం సంభవించింది. ఆరుగురు ఏకంగా వైకుంఠం చేరుకున్నారు. ఇక మహా కుంభమేళాలో కూడా సరిగ్గా ఇలాంటి తొక్కిసలాటల్లోనే పదుల సంఖ్యలో ప్రాణాలు పోయా యి. ఇప్పుడు చూస్తే ఆర్సీబీ గెలిచిందన్న సంతోషంలో బెంగళూరు చిన్నసామిస్టేడియంలోవిజయోత్సవాలకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 33 మంది వరకూ గాయ పడ్డారు. ఈ ఏడాది ఐపీఎల్ విన్నర్లకు ప్రభుత్వం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఇది కేవలం 30 నలభై వేల మంది మాత్రమే పట్టేంత చిన్న స్టేడియం. లక్షలాది మంది రావడంతో అంతా రసాబాస అయిపోయింది. చిన్నబిడ్డ నలిగిపోవడంతో పాటు ఒకరికి కత్తిపోట్లంటే పరిస్థితేంటో ఊహించుకోవచ్చు. ఇప్పుడున్న రోజుల్లో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూ ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరం. ఎందుకంటే ఇప్పుడు అంతగా ఎగబడాల్సిన అవసరమే లేదు. నిజానికి ఐపీఎల్ అన్నది చాలా చాలా చిన్న విషయం. ఎందుకంటే అది ఏం పెద్ద ట్రోఫీ కాదు. కాకుంటే ఇక్కడ కన్నడ జనం ఎన్నో ఎదురు చూపుల తర్వాత వచ్చిన కప్పు కావడం.. కోహ్లీ ఫ్యాన్స్ కి ఇదొక పండగ రోజే కాదనడం లేదు. కానీ ఇలాంటి ప్రాతాలకు వెళ్లడంలో ప్రజలదే తప్పునుకోవాలి. గతంలో తమ అభిమాన నాయకుడ్ని కావచ్చు, క్రికెటర్ని కావచ్చు దగ్గర్నుంచి చూసే ఛాన్స్ ఉండక పోయేది. అదే ఇప్పుడు ఎల్ఈడీ స్క్రీన్లు వచ్చేశాయ్. ఇంట్లో కూడా పెద్ద ఎత్తున బుల్లి తెరలు పెట్టుకుని. డైరెక్ట్ లైవ్ ఎక్స్ పీరియన్స్ ట్రై చేయొచ్చు. పుష్ప 2 విషయమే తీసుకుంటే ఇప్పుడున్న పైరసీ ఓటీటీ మానియాలో అంతగా సినిమా చూడ్డానికి ఎగబడ్డమేంటి? అది కూడా ప్రీమియర్ షో చూడ్డానికి పోటీపడ్డం ముమ్మాటికీ తప్పే. ఇందులో ఆ కుటుంబం తప్పే ఎక్కువ అని భావించాల్సి ఉంటుంది. ఇక తిరుమలలో ఇదే వైకుంఠ ద్వారా దర్శనానికి పది రోజుల పాటు అవకాశముంటుంది. ఎప్పుడైనా వెళ్లొచ్చు. కానీ జనం ఎగబడ్డంతో అక్కడా పరిస్థితి అదుపుతప్పింది. ఇప్పుడు టీటీడీ ఎన్నేసి లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చినా.. పోయిన వారి ప్రాణాలు తిరిగొస్తాయా? అయిన వారిని పోగొట్టుకున్న కుటుంబాల వెత తీరుతుందా? ఇక కుంభమేళా పరిస్థితి కూడా అంతే.. అదే పనిగా పర్వదినాలపుడు వెళ్లడం సరి కాదు. కానీ జనం ఎగబడి భారీ ఎత్తున ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో కనీ వినీ ఎరుగని రీతిలో.. ఢిల్లీ రైల్వే స్టేషన్లో కూడా తోపులాట జరిగి జనం మృతి చెందారంటే పరిస్థితి ఊహించుకోవచ్చు. అంత పిచ్చి చాదస్తమేంటి? మహా కుంభమేళాకు వెళ్లని వాళ్లు బతికి ఉంటే వెళ్లిన వాళ్లు చనిపోవడాన్ని ఏమని అర్థం చేసుకోవాలి???ఇప్పుడు చూస్తే చిన్నస్వామి స్టేడియం విషయం. అంతగా ఎగబడ్డంలో పబ్లిక్ దే తప్పుగా భావించాలి. ఇప్పటి రోజుల్లో పది మంది గుమిగూడే చోటకు వెళ్లడంలో వారి వారిదే తప్పు అవుతుంది. అంతగా ఎగబడాల్సిన అవసరం ఏముంది? ఇప్పుడా 11 మంది మృతుల్లో ఎందరు తల్లిదండ్రుల ఆశాజ్యోతులైన కుర్రాళ్లుంటారు? వారిని కోల్పోయిన ఆ పేరెంట్స్ కడుపుకోత ఎంతిచ్చి రుణం తీర్చుకోగలం. ఇలాంటి మానసిక స్థితి పూర్తిగా తప్పు. ఇదే కోహ్లీ తనను చూడ్డానికి జనం రావాలనుకుంటాడు, కానీ ఇలా ఎవర్నో చూడ్డానికి ఎగబడడు. కోహ్లీని చూస్తే ఏమొస్తుంది? తన కోసం జనం చచ్చేంతగా ఎగబడ్డాడని అతడనుకోవడం మినహా మరేదైనా లాభం ఉ ఒటుందా? అతడి సంగతి అలా ఉంచితే ఇపుడా తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల కడుపుకోత తీర్చేవారెవరు? ఈ దిశగా వీరంతా ఎందుకు ఆలోచించడం లేదు!!!ఒక్కోసారి క్రౌడ్ ఎగబడితే అక్కడున్న పోలీస్ సపోర్ట్ కూడా సరిపోదు. ఇక్కడే కాదు ఎక్కడైనా సరే పోలీసు సిబ్బంది ఎంత మంది జనం ఉన్నారో అంత మందికి సరిపడా ఉండరు. ఇలా ఎగబడితే వాళ్లు కూడా చేతులెత్తేయడం ఖాయం. ఏదైనా ఒక కార్యక్రమానికి ప్రజలు ఎంత మంది హాజరవుతారన్న అంచనా లేకపోవడం, దానికి తగ్గట్టు నిర్వాహకులు లేదా అధికారులు ఏర్పాట్లు చేయకపోవడం ఈ తొక్కిసలాట మరణాలకు కారణం అవుతున్నాయి. అంచనాకు మించి జనాలు వస్తే వారు రావడానికి, వెళ్లడానికి తగిన ద్వారాలు ఏర్పాటు చేయలేకపోవడం, క్యూ పద్ధతిని అమలు చేయడంలో విఫలం కావడం, పోలీసుల నియంత్రణా లోపాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏదైనా ఒక ఉత్సవం లేదా సభ జరిగినప్పుడు టపాసులు పేలడం దగ్గర నుంచి ఏదైనా పెద్ద శబ్దాలు వస్తే అక్కడ గుమికూడిన ప్రజల్లో భయాందోళనలు కలుగుతుంటాయి. అదే సమయంలో ఏదైనా వదంతి వ్యాప్తి చెందితే ప్రజలు ఒక్కసారిగా భయంతో పరుగులు తీయడం జరుగుతుంది. అలాంటి అవాంఛనీయ కదలికలు తొక్కిసలాటకు కారణమవుతున్నాయి. చాలా సందర్భాల్లో ఈ వదంతుల కారణంగా భయపడి పరుగులు తీయడం ద్వారా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు నమోదు అవుతున్నాయి. ఏదైనా సభకు లేదా ఉత్సవాలు, జాతరలకు లక్షలాదిగా తరలి వచ్చే ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో నిర్వాహకులు తప్పులు చేస్తుంటారు. బలహీనమైన బారికేడ్లు ఏర్పాటు చేయడం, సరైన లైటింగ్ సదుపాయాలు కల్పించకపోవడం, నాణ్యత లేని తాత్కాలిక నిర్మాణాలు చేయడం వల్ల అవి కూలడం వంటి ఘటనల వల్ల కూడా తొక్కిసలాటలు జరుగుతున్నాయి. నిజానికి బెంగళూరు పోలీసులు చాలా చాలా స్ట్రిక్ట్. స్పీడ్ లిమిట్ పెరిగితే వేగంగా దూసుకెళ్తున్న బండ్ల మీద లాఠీలు విసురుతారు. అలాంటి పోలీసుల వల్ల కూడా ఈ తొక్కిసలాట కంట్రోల్ కాలేదంటే పరిస్థితి ఊహించుకోవచ్చు. ఇప్పుడు కోహ్లీని చూడ్డానికి ఎగబడ్డారు సరే. మరి ఆయన్ను చూడ్డానికే వీరు లేరు. అలాంటి పరిస్థితి తెచ్చుకోవడం తప్పు.. కోహ్లీ కావచ్చు అతడి టీమ్ మేనేజ్మెంట్ కావచ్చు టీమ్ మెంబర్స్ కావచ్చు.. పోలీసుల తప్పు కూడా ఉ ఒడక పోవచ్చు. అంతగా ఎగబడ్డ జనానిదే అవుతుందని అంటారు సామాజికవేత్తలు.

# కనీస జీతం 61వేల 960

కడప, జూన్ 7,: వాళ్ల జీతం కూడా తగ్గకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుంది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలిటెక్నిక్ లెక్చరర్లకు సంబంధించి పోస్టుల రేషనలైజేషన్ కు సంబంధించి విచారణకు డిమాండ్లు వస్తున్నాయి. జాతీయ వైద్య కమిషన్ సలహాదారుడిగా డాక్టర్ శ్రీహరిబాబు నియమితమయ్యారు. ప్రభుత్వం హెల్త్ ఎడ్యుకేటర్ల హోదాను వైద్య మరియు ఆరోగ్య శాఖలో మార్చింది. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ లెక్చరర్లకు సంబంధించి ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఒప్పంద లెక్చరర్ల సేవలను ప్రభుత్వం పునరుద్ధరణ చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారి చేసింది. ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలలో ఇప్పటికే పని చేస్తున్న 39 ఒప్పంద లెక్చరర్స్ తో పాటు 116 వర్క షాప్ సిబ్బంది సేవలను కూడా పునరుద్ధరిస్తున్నట్లు తెలిపింది. ప్రభుత్వం వీళ్ళ సేవలను జూన్ 1, 2025 నుంచి ఏప్రిల్ 30, 2026 11 నెలలపాటు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సర్వీస్ ను పొడిగిస్తూ ప్రభుత్వం వీరికి నెలకు రూ.61,960 జీతం చెల్లించేలాగ ఉత్తర్వులు జారీ చేసింది. నిజానికి డైరెక్టరేట్ వీరి జీతాన్ని రూ.54,060 కి తగ్గించేందుకు ప్రతిపాదనలను పంపించింది. అయితే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లెక్చలర్ల అభ్యర్థన మేరకు వారి జీతం తగ్గకుండా పూర్తి చర్యలు తీసుకున్నట్లు పాలిటెక్నిక్ ఆల్ కాంట్రాక్ట లెక్చరర్ అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. అధ్యాపకుల సంఘాలు పాలిటెక్నిక్ లెక్చర్ వల్ల పోస్టుల రేషనాలైజేషన్పై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ పోస్టులకు సంబంధించి హేతుబద్ధీకరణ సరిగ్గా జరగలేదని ఈ సంఘాలు ఆరోపిస్తున్నాయి. వీటిపై సరైన విచారణ జరపాలని గౌరవాధ్యక్షుడు వంటేరు శ్రీనివాసరెడ్డి. ఈ క్రమంలో ఆయన విద్యార్థుల సంఖ్యను పరిగణ లోకి తీసుకోకుండానే కొన్ని కాలేజీలలో అవసరం లేకుండానే పోస్టులు ఇచ్చారని తెలిపారు. ఈ క్రమంలో ప్రస్తుతం కడప జిల్లా సింహాద్రిపురం పాలిటెక్నిక్ కాలేజీలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ కూడా అక్కడ ముగ్గురు ఫిజిక్స్ లెక్చరర్స్ ను కేటాయిం చారు అని తెలిపారు. అలాగే మెకానికల్ విభాగంలో సీనియర్ లెక్చరర్ ను అవసరం లేకపోయినా కూడా నియమించారని తెలిపారు.

# ఏపీలో తృప్తి క్యాంటీన్లు...

విశాఖపట్టణం, జూన్ 7,: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తృప్తి క్యాంటీన్లను ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే. తొలుత నెల్లూరులో ప్రారంభించిన తృప్తి క్యాంటీన్లకు మంచి ఆదరణ, స్పందన వస్తోంది. నెల్లూరులో మొదటి తృప్తి క్యాంటీన్ను మే నెల 5న మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ క్రమంలో ప్రభుత్వం విశాఖపట్నం, విజయవాడలో మరో ఆరు క్యాంటీన్ల ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా మహిళలు) సభ్యులకు ఉపాధి కల్పించడం కోసం ఈ క్యాంటీన్లను తీసుకొచ్చారు. పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు నుంచి పెట్టుబడి నిధి కింద రుణాలు అందిస్తారు.. వాటితో క్యాంటీన్ల ఏర్పాటు చేస్తారు. ఇప్పుడు విశాఖపట్నంలో 4, విజయవాడలో 2 తృప్తి క్యాంటీన్ల ఏర్పాటు చేయనున్నారు.. వీటికి కావాల్సిన కంటెయినర్లు, మిగిలిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కో క్యాంటీన్ ఏర్పాటుకు దాదాపు రూ. 13.50 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. నగరపాలక సంస్థ స్థలంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ క్యాంటీన్లు పెట్టుకోవచ్చు. స్థలానికి అద్దె చెల్లించాల్సిన అవసరం లేదు.. విద్యుత్ సరఫరా కూడా ఉచితంగా అందిస్తారు. ఈ క్యాంటీన్లు విజయవంతం అయితే మరిన్ని ప్రాంతాలకు విస్తరించే ఆలోచనలో ఉన్నారు అధికారులు. వీటితో పాటుగా ఈ ఏడాది మార్చి 8 నుంచి జూన్ 8 మధ్య కర్నూలులో 10, ఆదోనిలో 2, ఎమ్మిగనూరులో 1 తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నంద్యాల జిల్లాలో కూడా మరో 10 క్యాంటీన్లు ఏర్పాటు చేస్తారు. ఈ తృప్తి క్యాంటీన్లను నడిపేందుకు స్వయం సహాయక సంఘాల నుంచి ఒక్కో యూనిట్కు నలుగురు మహిళా సభ్యులను ఎంపిక చేస్తారు. ప్రభుత్వం 20 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పుతో కంటెయినర్ను అందిస్తుంది. అలాగే క్యాంటీన్లో అందించే వంటకాలు, నిర్వహణపై శిక్షణ అందిస్తారు. అలాగే పర్యావరణానికి మేలు చేసేలా వంట చేయడానికి ఎలక్ట్రిక్ పరికరాలు.. పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ పవర్ను కూడా ఉపయోగిస్తారు. ఈ తృప్తి క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందుబాటులో ఉంటాయి. అలాగే అనుభవజ్ఞులైన చెఫ్లు ఉంటారు.. అధికారులు ఎప్పటికప్పుడు అక్కడ అందించే ఫుడ్ను తనిఖీ చేస్తారు.. అవసరమైన సూచనలు చేస్తారు. ప్రజలకు సంతృప్తికరమైన భోజనం అందించి.. వారి నుంచి అభిప్రాయాలను తెలుసుకొని క్యాంటీన్లను సమర్థంగా నడిపిస్తారు. ఈ క్యాంటీన్లు నగరాలు, పట్టణ ప్రాంతాల్లోని ముఖ్యమైన కూడళ్లలో, హైవేలకు దగ్గరలో ఏర్పాటు చేస్తారు. ఇవి 24 గంటలు పనిచేస్తాయి. మొత్తం మీద తృప్తి క్యాంటీన్లలో రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటుంది.. విశాఖపట్నం, విజయవాడవాసులకు పండగే అని చెప్పాలి.


# చిక్కని పట్టు



నెల్లూరు, జూన్ 7,: వైసీపీ అధినేత జగన్కు ముందున్నది ముళ్లదారే. ఈ విషయంలో ఎలాంటి శషభిషలకు తావులేదు. ఆయన అనుకున్నట్టుగానో.. ఆయన ఊహించుకుంటున్నట్టుగానో.. ఏదీ సానుకూలంగా జరుగుతుందని భావించే పరిస్థితి ఇప్పుడు లేదు. తాజాగా చేపట్టిన 'వెన్నుపోటు దినం' దీనికి ప్రత్యక్ష నిదర్శనం. ఎందుకంటే.. ఆయన అనుకున్న విధంగా అయితే.. ఈ నిరసన సాగలేదు. పైగా గతంలో వైసీపీ పాలనలో పదవులు పొందినవారే.. ఇప్పుడు తీవ్ర విమర్శలతో చెలరేగిపోయారు. జగన్ నేరచరిత్ర ఇదీ అంటూ.. మాటలతో యుద్ధం ప్రకటించారు. వాస్తవానికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసే నిరసనలకు.. మంచి ఫలితాలు ఆశించడం పార్టీలకు తప్పుకాదు. అయితే.. ఈ విష యంలో ఆచి తూచి అడుగులు వేయాలి. సమయం, సందర్భం కూడా చూసుకోవాలి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏమీ అమలు చేయడం లేదనే అనుకున్నా.. ప్రజల్లో ఇంకా అలాంటి ధోరణి కనిపించడం లేదు. "చంద్రబాబు ఉన్నారు.. చేస్తారు.. పవన్ కల్యా ణ్ ఉన్నాడు.. చేయిస్తాడు" అనే ఆశ సజీవంగా ఉందన్న విషయం తరచుగా వినిపిస్తూనే ఉంది. పైగా.. కళ్ల ముందు కూటమి చేసిన రహదారుల బాగుచేత, పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ పరీక్షలు.. వంటివి కనిపిస్తున్నాయి. సో.. ఈ నేపథ్యాన్ని జగన్ ఎక్కడో మిస్ అయ్యారు. ప్రజల నాడినిపట్టుకుని వారికి అనుకూలంగా పనిచేసిన పార్టీనే ప్రజల మధ్య ఉంటుంది. ప్రజలు కూడా అంగీకరిస్తారు. ఈ విషయంలో జగన్ పూర్తిగా విఫలమవుతున్నారు. ప్రజలు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్న అంశాలను పట్టుకుని.. వాటిపై ఆయన పోరాటాలకు దిగితే..కొంతమేరకైనా సింపతీ దక్కి ఉండేది. కానీ, అలా చేయలేదు. ఏడాది అయింది.. సూపర్ సిక్స్ అమలు చేయలేదన్న ఏకైక వాదనను తెరమీదికి తీసుకువచ్చారు. ఇది అట్టర్ ఫ్లాప్ అయింది. సాధారణ ప్రజలు కూడా పట్టించుకునే తీరిక లేకుండా పోయింది. ఎవరూ కలిసిరాలేదు. వైసీపీ నాయకులు చేసిన నిరసనలు రికార్డు కూడా చేరలేదు. మరోవైపు.. రాష్ట్రంలో ఎన్నికల ఫలితం వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో కూటమి పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నాయి. ఇదేసమయంలో వైసీపీని ఏకేశాయి. దీనికి కారణం.. జగన్ ఇచ్చిన పిలుపే. అంతేకాదు.. కూటమి బలంతో పోల్చి నప్పుడు వైసీపీ బలం ఇప్పుడు చాలా వరకు తక్కువగానే ఉంది.

అటు మీడియా పరంగా.. ఇటు నాయకుల పరంగా కూడా.. వైసీపీకి ఎదురు దెబ్బలు ఇంకా మానలేదు. ఈ క్రమంలో జగన్ అలివిమీరిన చింతనతో చేపట్టే కార్యక్రమాలకు ఇకనైనా బ్రేకులు వేయాలి. ప్రజల ఆమోదం పొందేలా వ్యవహరించాలి. అప్పుడు మాత్రమే ఆయన చేపట్టే నిరసనలకు, ఆయనకు కూడా విలువ ఉంటుందని అంటున్నారు పరిశీలకులు.

# భూ భారతిలో భూ మిత్ర ఆప్షన్



నల్గొండ జూన్ 7,: తెలంగాణలో భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు మండలాల్లో సేవలు ప్రారంభమయ్యాయి. అయితే ఈ కొత్త పోర్టల్ లో 'భూమిత్ర' అనే కొత్త సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. తెలంగాణలో వ్యవసాయ భూముల నిర్వహణకు భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలు మండలాల్లో ఈసేవలు ప్రారంభమయ్యాయి. దీని ఆధారంగానే రిజిస్ట్రేషన్ల ప్రక్రియతో పాటు పలు సేవలు అందుతున్నాయి. తాజాగా ఈ పోర్టల్ కు సంబంధించి ప్రభుత్వం మరో కొత్త అప్డేట్ ఇచ్చింది. పోర్టల్ లో భూ మిత్ర ఆప్షన్ అందుబాటులోకి వచ్చినట్లు తెలిపింది. ఈ ఆప్షన్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలను పొందవచ్చు. ఆ ఆప్షన్ ద్వారా? భూ భారతిలో యూజర్లు అడిగే ప్రశ్నలకు అప్పటికప్పుడు సమాధానమిచ్చేలా ఈ చాట్ బాట్ పని చేస్తుందని ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. రైతులు ప్రాథమికంగా ఇచ్చే వివరాలతో సరైన సమాచారం ఇవ్వడానికి ఈ భూ మిత్ర ఉపయోగపడుతుందని ప్రభుత్వం వెల్లడించింది. హెల్ప్ డెస్క్ కింద ఈ చాట్బాట్(భూ మిత్ర)ను వినియోగించనున్నారు. ప్రాసెస్ ఇలా?. ఈ సేవలను పొందటానికి ముందుగా (తెలంగాణ భూ భారతి) వెబ్ సైట్ లోకి వెళ్లాలి. హోం పేజీలో చివర్లో కనిపించే భూమిత్ర ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ప్రాథమికంగా ఇక్కడ కొన్ని ప్రశ్నలు ఉంటాయి.. అవి కాకుండా ఇంకా ఏమైనా ప్రశ్నలు కూడా అడగొచ్చు. టైప్ చేసి సెండ్ చేస్తే? వెంటనే మీకు రిప్లే వస్తుంది. తద్వారా భూముల వివరాలు, లావాదేవీల నిర్వహణలో వచ్చే సందేహాలను నివృత్తి చేసే అవకాశం ఉంటుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి పోర్టల్ లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలను తెలుసుకునే సేవలు అందుబాటులో ఉండేలా రూపకల్పన చేశారు. వీటి ఆధారంగా సులభంగా భూ వివరాలను పొందవచ్చు. భూ భారతి పోర్టల్ సమస్యలు, విచారణ కోసం టోల్ ఫ్రీ నెంబర్ ను తెలంగాణ సర్కార్ అందుబాటులోకి తీసుకువచ్చింది. పోర్టల్ లో తలెత్తే సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు వీలుగా 9140 - 29313999 నెంబర్ ను ప్రారంభించింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య భూ భారతి టోల్ ఫ్రీ నెంబర్ సేవలను పొందవచ్చు.

## జీవీఎంసీకి కమిషనర్ కావాలి

విశాఖపట్నం: నాలుగు నెలలుగా విశాఖ కమిషనర్ లేకపోవడం సరికాదని, దీనిపై కార్పొరేటర్లతోపాటు ఎమ్మెల్యేలంతా తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిద్దామని ఎమ్మెల్యే విష్ణుకుమార్రాజు మాట్లాడుతూ ప్రతిపాదించారు. రోడ్లను తవ్వేసి సరిగా పూడ్చడం లేదని ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టర్లు 25 శాతం లెస్కు ఎలా టెండర్ వేస్తున్నారని, దీనిలో ఇంజనీరింగ్ అధికారుల పాత్రపై ఆరోపణలు ఉన్నాయన్నారు.

# ఆఫీసులో ఉద్యోగుల ముద్దులు..

వరంగల్, జూన్ 7, : ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చి, జీతం ఇచ్చి.. పనులు చేయండ్రా అని పంపితే .. వారు చేస్తున్న పనులు మాత్రం వేరే ఉన్నాయి. కుర్చీలో కూర్చుని పని చేయకుండా.. తోటి ఉద్యోగినితో ముద్దు ముచ్చట్లు పెట్టుకుంటున్నాడు. ఇద్దరూ కొత్తగా చేరిన వారే. ప్రేమలో ఉన్నారో.. దోమలు కుడుతున్నాయని కంగారు పడుతున్నారో కానీ.. ఉద్యోగానికి వచ్చినప్పటి నుండి అదే పని. దాంతో చిరాకేసిన కొంత మంది కిటీకీ నుంచి వీడియో తీసి.. వారి బాగోతాన్ని సోషల్ మీడియాలో పెట్టారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో ఈ ఘటన జరిగింది. విధులు నిర్వహించాల్సిన వీరు ముద్దు ముచ్చట తో రాసలీలల్లో మునిగిపోయారు. నిత్యం వేలాది మంది ప్రజలు వివిధ పనులకోసం కార్పొరేషన్ కార్యాలయానికి వస్తూంటారు. వారు అదే పనిగా తిరగడం తప్ప పనులు కావు. ఎందుకంటే.. ఉద్యోగులు ఇలాంటి పనులు చేస్తూంటారు. కార్పొరేషన్ కార్యాలయంలోని ఎకౌంట్స్ విభాగంలో రెగ్యులర్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆ ఇద్దరూ అకౌంట్స్ సరి చేసుకోవడానికే సమయం ఉండదు. ఇక ఇతర పనులు ఎక్కడ చేస్తారు. బిల్లులు రావాల్సిన వారు.. మంజూరు కావాల్సిన వారు అదేపనిగా కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉంటారు. పనులు కావు. వీరినిర్వాకాలు చూసి చాలా మంది గుట్టు బయట పెట్టాలనుకున్నారు. రాసలీలల్లో మునిగిపోయిన సమయంలో కార్యాలయానికి వచ్చిన ఎవరో వీడియో చిత్రీకరించారు. అయితే ఈ ఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. రాసలీలల పై ఇద్దరు ఉద్యోగులను ఉన్నతాధికారులు మందలించారు. ఈ ఉద్యోగుల అనుచిత ప్రవర్తన మొదట ఉన్నతాధికారుల దృష్టికి వచ్చినప్పుడు, వారిని కేవలం మందలించి విడిచిపెట్టినట్లు సమాచారం. అయితే, ఈ హెచ్చరికలను వారు ఏ మాత్రం లెక్కచేయకుండా, తమ తీరును మార్చుకోకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. కార్యాలయ ప్రాంగణాన్ని తమ వ్యక్తిగత ప్రవర్తనలకు వేదికగా మార్చుకోవడం పట్ల తోటి ఉద్యోగులు కూడా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా సేవకు అంకితం కావాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ఇలాంటి అసాంఘిక చేష్టలకు కేంద్రంగా మారడం బల్దియా గౌరవానికి భంగం కలిగిస్తుందని నగర ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు ఇకనైనా కళ్ళు తెరిచి, తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని తోటి ఉద్యోగులు, నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అనుచిత ప్రవర్తనకు పాల్పడిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే ఇలాంటి ఘటనలను అరికట్టవచ్చని, కార్యాలయ వాతావరణంలో వృత్తిపరమైన ప్రమాణాలను పునరుద్ధరించవచ్చని సూచిస్తున్నారు. రాసలీలలు పాల్పడిన ఇద్దరి పై అధికారులు విచారణ చేపట్టారు. విచారణ అనంతరం చర్యలు తీసుకుంటారా.. లేక మందలించి వదిలేస్తారా వేచి చూడాలి. ఈ ఇద్దరూ ఉద్యోగులు కొత్తగా చేరిన వారని చెబుతున్నారు. తాము ప్రేమలో ఉన్నామని వారు సమర్థించుకునే ప్రయత్నం చేసినట్లుగా చెబుతున్నారు. ప్రేమలో ఉంటే ఆపీసులో ముద్దులు పెట్టుకోవడం ఏమిటన్న ప్రశ్నలు వస్తున్నాయి

# మంత్రులకు సుతి మెత్తని క్లాస్



విజయవాడ, జూన్ 7,: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రులు మాట్లాడే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంత్రుల మధ్య సమన్వయం కొరవడితే నవ్వుల పాలవుతామని, ఒకే అంశంపై మాట్లాడేటప్పుడు అందరూ ఒకే విధంగా మాట్లాడితే ప్రజల్లోకి సరైన పద్ధతిలో వెళుతుందని చంద్రబాబు అన్నారు. అంతే తప్ప ఎవరికి వారు ఒకే అంశంపై వేర్వేరు విధంగా మాట్లాడితే ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకత పెంచుకునే అవకాశముందని చెప్పారు. అందుకే మాట్లాడే ముందు మంత్రులు సబ్జెక్ట్ పై అవగాహనకు వచ్చి మాట్లాడాలని, సమన్వయంతో వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా మంత్రులందరూ చంద్రబాబుకు అభినందనలు తెలిపారుకొందరు మంత్రుల పనితీరును... అయితే మంత్రులు ఇంకా పనితీరును మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందని, కేవలం శాఖపరమైన విషయాలు మాత్రమే కాకుండా పార్టీ సంబంధిత విషయాలను గ్రౌండ్ లెవెల్లో ఏం జరుగుతుందన్నది ఎప్పటికప్పుడు తెలుసుకుని తమకు కేటాయించిన జిల్లాల్లో పరిస్థితులను తమకు తెలియజేయాలని కోరారు. అలాగే కార్యకర్తలకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని కూడా చంద్రబాబుఅన్నారు. ఈ ఏడాదిలో అనేక మంది కొత్తగా మంత్రి పదవులు చేపట్టారని, వచ్చేఏడాదికి పనితీరును మరింత మెరుగుపర్చుకోవాలని చంద్రబాబు సూచించారు. చాలా మంది మంత్రుల పనితీరు బాగుందని, అయితే కొందరు మాత్రం కొంత తమ వ్యవహారశైలితో పాటు పనితీరులో కూడా మార్పులు చేసుకోవాలని ఆయన అన్నారు... ప్రత్యర్థి పార్టీ నేతల అరెస్ట్ ల గురించి ఆలోచించవద్దని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసి ఉంటే ఖచ్చితంగా అరెస్ట్ అవుతారని చంద్రబాబు తెలిపారు అది జగన్ అయినా మరొకరయినా ఒకటే న్యాయం ఉంటుందని అన్నారు. నిత్యం ప్రజల్లో మమేకమవుతూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, సోషల్ మీడియాలో పాటు పత్రికల్లో వచ్చే వార్తలకు కూడా మంత్రులు స్పందించాలని, లేకపోతే అందులో వచ్చే వార్తలు నిజమని ప్రజలు భావించే అవకాశముంటుందని, ఆ ఛాన్స్ ఎవరూ తీసుకోవద్దని అన్నారు. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు ముందుండాలని కూడా చంద్రబాబు మంత్రులను ఆదేశించారు.ఏడాది పాలనపై బాగుందనే ఫీలింగ్ ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కావస్తుంది. ఈ ఏడాది పాలనలో చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపై చర్చ జరుగుతుంది. అయితే కూటమి ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత కనిపించడం లేదు. ఏడాది మాత్రమే కావడంతో ప్రజలు ఇంకా ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. అదే సమయంలో జగన్ ఐదేళ్ల పాలనతో బేరీజు వేసుకుని చూస్తే ఇటు పరవాలేదని చెప్పలేని పరిస్థితి. అటు బాగా లేదని అనలేని స్థితి ఉంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ప్రతి ఒక్కరి మనసులో అభివృద్ధి జరగాలని ఆశిస్తారు. అదే సమయంలో మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఉండాలని భావిస్తారు. అయితే ఏడాదిలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజల అంచనాలు, ఆలోచనలు అందుకోలేకపోయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.. రోడ్లు బాగుండాలని కోరుకుంటారు. పరిశ్రమలు రావాలని అనుకుంటారు. పది మందికి ఉపాధి అవకాశాలు దక్కాలని ఆశిస్తారు. నిరుద్యోగ సమస్య లేకుండా తక్కువ ధరలకు నిత్యావసరాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు సహజంగా కోరుకుంటారు. ఈ విషయాల్లో కూటమి ప్రభుత్వానికి మంచి మార్కులే పడతాయి. ఎందుకంటే వచ్చిన వెంటనే రహదారులను మరమ్మతులు చేశారు. పరిశ్రమలు కూడా ఒక్కొక్కటి వస్తున్నాయి. ఉపాధి అవకాశాలు మెరుగయితాయన్న భావన ప్రజల్లో ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నుంచి సహకారం అందుతుండటంతో నిధులు సమకూరడంతో పాటు పరిశ్రమలు కూడా త్వరగానే వస్తాయని ప్రజలు భావిస్తున్నారు. అయితే మిగిలిన తొమ్మిది నెలల్లో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుంటే పరవాలేదని పించేలా ఉందని ప్రజలు అంటున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలపై మాతరం పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు పెదవి విరుస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛను నాలుగు వేల రూపాయలకు పెంచడం ఒకే. అదే సమయంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అందచేస్తున్నారు. అంతకు మించి రైతులకు, మహిళలకు, విద్యార్థులకు సంబంధించిన పథకాలను గ్రౌండ్ చేయలేకపోవడంతో ఒకింత ఆ వర్గం ప్రజలు మాత్రం పెదవి విరుస్తున్నారు. జగన్ హయాంలో తమ బ్యాంకు అకౌంట్లో డబ్బులు ఉండేవని, కానీ కూటమి సర్కార్ ఏర్పాటయిన ఏడాదిలో అకౌంట్ లోకి పైసా పడకపోవడంపై ఒకింత అసంతృప్తి కనిపిస్తుంది. కానీ చంద్రబాబు మాత్రం గత ప్రభుత్వం పది లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని, వరసగా అన్ని పథకాలను అమలు చేస్తామని, ఇచ్చిన హామీలతో క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పడం ఒకింత ఊరటనిచ్చే అంశమే. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని అందచేయనున్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని కూడా అమలు చేస్తామని ప్రకటించారు. కానీ ఒకేసారి కాకుండా విడతల వారీగా జమ చేస్తామని చెప్పడం ఒకింత ప్రజల్లో అసహనంకలుగుతుంది. రెండు నుంచి మూడు వేలు వస్తే ఉపయోగం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు ఆగస్టు పదిహేనో తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందిస్తుండటంతో రానున్న కాలంలో ఈ ఒపీనియన్ లో మార్పు వచ్చే అవకాశముందన్న భావనలో టీడీపీ నేతలున్నారు.

## త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ

### -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని: త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం శారదా నగర్, రామగుండం, ఫోరిక్లయిన్ ఈద్గాలల్లో జరిగిన బక్రీద్ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు చేశారు.. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బక్రీద్ అనేది త్యాగానికి, విశ్వాసానికి, అల్లాహ్‌కి విధేయతకు ప్రతీక. ప్రవక్త ఇబ్రాహీం (అలైహిస్సలాం) చేసిన త్యాగం మనందరికి నిస్వార్థత, ధైర్యం, భక్తి అనే విలువల్ని గుర్తు చేస్తుంది. ఈ పండుగ సారాంశం మనం పంచుకునే ప్రేమలో, సహనంలో, మానవత్వంలో ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోంది. ఆయన దృష్టిలో ప్రతి మతస్తుడూ సమానంగా గౌరవించబడతాడు. మైనారిటీల కోసం విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో అనేక పథకాలు తీసుకొచ్చారు. ముస్లిం సోదరులకు కావలసిన మౌలిక వసతులు, మసీదు అభివృద్ధి, గురుకుల పాఠశాలలు ప్రభుత్వం ప్రాధాన్యతగా చూస్తోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు.రామగుండం నియోజకవర్గంలో ఉన్న ఈద్గాలు కాబ్రస్థాన్ ల అభివృద్ధికి సింగరేణి నుండి 95లక్షలు, ప్రభుత్వం నుండి 4 కోట్ల 11లక్షల రూపాయల నిధులు విడుదల చేపించడం పట్ల ముస్లిం సోదరులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు అధ్యక్షులు తదితరులున్నారు

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు మారేనా!

**ప్రత్యేక కార్పొరేషన్ ఉందా! లేదా!**

**ప్రభుత్వ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వెట్టి చాకిరి**

**చాలీచాలని జీతాలతో కాలం గడుపుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు**

గోదావరిఖని : తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు మారేనా ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరి ఒక తాటి మీదికి తెచ్చి వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిఉద్యోగ ఉద్యోగభద్రతకలిగిస్తానని ఔట్సోర్సిం గ్ ఉద్యోగులకు భరోసా కల్పించారు. కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పట్టించుకోవడంలేదని ఉద్యోగులు మనోవేదన గురి అవుతున్నారు.ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్.: ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ భద్రత తో పాటు కుటుంబ సభ్యులందరికీ ఇ.స్. ఐ, పిఎఫ్ వంటి సదుపాయాలు వర్తిస్తాయి. అలాగే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వలన జీతభత్యాలు కూడా పెరుగుతాయని, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఆంధ్రప్రదేశ్లో అక్కడి ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వలన వారికి ఉద్యోగ భద్రత తో పాటు అక్కడి ప్రభుత్వం అన్ని సదుపాయాలు అందిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులంతా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేడుకుంటున్నారు.ప్రభుత్వ కార్యాలయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులబెట్టి చాకిరి శ్రమదోపిడి.: ప్రభుత్వ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులే వారితో రోజు 14 గంటలు పని చేయించుకుంటూ చెమదోపిడి గురి అవుతున్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో సమయపాలన లేకుండా పై అధికారులు వారితో పని చేయించుకోవడం కాకుండా వారిని సూటి పోటీ మాటలతో చులకనగా చూడడం వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పై అధికారులతో మానసిక వేదన గురవుతున్నారని అంటున్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు మారేనా!: తెలంగాణ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంవత్సరాలకు కొద్ది చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు మారుతాయా! మాకు రోజులు వస్తాయా అంటూ ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద మనసు తో ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలని ఉద్యోగులంతా వేడుకుంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆదుకోవాలి. : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. వివిధ ప్రభుత్వ కార్యాలయంలో సుమారు 4 లక్షలకు పైన విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులుకొని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారిని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# 'తల్లికి వందనం' ఎప్పుడు?

**ఇంకా ఖరారు కాని విధివిధానాలు**

**మరో ఐదు రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం**



అమరావతి :ఈ ఏడాది బడులు తెరిచేనాటికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తాం..' ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు ఇటీవల కాలంలో చేసిన ప్రకటనల సారాంశం. నేతలు పదేపదే చెబుతుండటంతో ఆ మేరకు విద్యార్థుల తల్లితండ్రులు కూడా ఆశలు పెట్టుకున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభంలో తప్పనిసరిగా మారిన ఖర్చుల భారం నుండి కొంత మేరకైనా ఊరట లభిస్తుందని ఆశించారు. అయితే, ఆచరణలో ఈ ఆశలు నెరవేరడంపై అనుమానలు నెలకొన్నాయి. మరో నాలుగైదు రోజుల్లో బడులు ప్రారంభం అవుతుండగా ఇంతవరకు ఈ పథకానికి సంబంధించిన విధి విధానాలను ప్రభుత్వం ఖరారు చేయకపోవడమే దీనికి కారణం. ఆర్థికశాఖకు కూడా ఈ పథకం అమలుకు ఎటువంటి సూచనలు అందలేదని సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండటంతో ఒకేసారి కాకుండా విడతల వారీగా ఈ పథకాన్ని అమలు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు చెబుతున్నారు. ముఖ్యమంత్రి కూడా ఈ దిశలో సంకేతాలు ఇస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ ఏడాది ఒకేసారి 'తల్లికి వందనం' పథకం ఉండకపోవచ్చని, మూడు, నాలుగు దఫాలుగా అమలుచేసు అవకాశం ఉందని చర్చ సాగుతోంది. దీనికి సంబంధించి కూడా ఎటువంటి మార్గదర్శకాలు ప్రభుత్వం నుండి రాకపోవడంతో, అవి వస్తే కానీ, తాము ఏమీ చెప్పలేమని అధికారులు అంటున్నారరు. ఈ నేపథ్యంలో ఈ పథకం పాఠశాలలు తెరిచే నాటికి అమలవుతుందా? అమలు చేస్తే ఎలాంటి నిబంధనలు విధిస్తారు? ఒకేసారి అమలు చేస్తారా? విడతాల వారీగా అమలు చేస్తారా? అనే అనుమానాలు తల్లిదండ్రుల్లో నెలకొన్నాయి ఆంక్షలు తప్పవా: గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన అమ్మఒడి పథకంలో ఆదాయ పన్ను చెల్లించే వారిని, తెల్లరేషన్ కార్డు లేనివారిని, 300 యూనిట్ల విద్యుత్ వినియోగించేవారిని, కారు కలిగి ఉన్న వారిని, అర్బన్ ప్రాంతంలో 1000 చదరపు అడుగుల స్థలం ఉన్నవారిని మినహాయించిన సంగతి తెలిసిందే. 75శాతం హాజరు నిబంధనను కూడా అమలు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు విధిస్తుందో తెలియాల్సి ఉంది. విద్యుత్ వినియోగం ఆధారంగా ప్రభుత్వ పథకాలకు పేదలను దూరం చేయడం సరికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాదించారు. గత ప్రభుత్వం అమలు చేసిన నిబంధనలే అమలు చేస్తారా? లేదంటే విద్యుత్ వినియోగం, కారు నిబంధనలు తొలగిస్తారా? అమలు చేస్తారా? అనేది తెలియాల్సి ఉంది. విధివిధానాలను ఆర్థిక శాఖ విడుదల చేస్తుందని, తమ పరిధి కాదని పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. అర్హులు 65లక్షలు: నిబంధనలు రాకముందే వడబోత కార్యక్రమాన్ని విద్యాశాఖ చేపట్టినట్లు తెలిసింది. 2024-25 విద్యాసంవత్సరంలో 1 నుంచి ఇంటర్మీడియట్ వరకు రాష్ట్రంలో సుమారు 81 లక్షల మంది విద్యార్థులు చదువుకున్నారు. వీరిలో ఈ పథకానికి సుమారు 65 లక్షల మంది అర్హులని విద్యాశాఖ తేల్చింది. వీరికి ఈ పథకం అమలు చేయడానికి సుమారు రూ.9600కోట్లు అవసరమని విద్యాశాఖ, ఆర్థిక శాఖ అధికారులు లెక్కలు వేశారు. వైసిపి హయంలో ప్రతి ఏటా సుమారు 42-44లక్షల మంది విద్యార్థులను అర్హులుగా తేల్చి ఏటా రూ.6500కోట్లు ఖర్చుచేసింది.
ఆధార్ కేంద్రాల వైపు ప్రజలు పరుగు: ప్రభుత్వం నుంచి ఈ పథకానికి సంబంధించిన విధివిధానాలు అధికారికంగా ఇప్పటికీ విడుదల కాలేదు. కానీ ఈ పథకం అమలు కావాలంటే విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాను ఆధార్ నెంబర్‌తో, ఎన్‌పిసిఐతో జూన్ 5వ తేదిలోపు లింక్ చేసుకోవాలనే ప్రచారం సామాజిక మాధ్యమాల్లో జరుగుతోంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆధార్ కేంద్రాలు, బ్యాంక్, గ్రామ, వార్డు సచివాలయాలకు క్యూ కడుతున్నారు.

# స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**ఉన్నతాధికారుల ఆదేశాలను అమలు పరచాలి**

**నిరుద్యోగ యువతకు కుచ్చుటోపి**

**చెప్పేది శ్రీరంగనీతులు దూరేది ....**

**ఒక కార్మిక సంఘం నాయకులపై తీవ్ర అసంతృప్తి ప్రకటించిన బాబు**

**ఎస్ఎంఎస్ ప్లాంట్ లో రాజకీయ నేతలు సూచించిన వారికే ఉద్యోగాలు**

**కాసులు సమర్పిస్తేనే నౌకరి...**

**సామాజిక సేవకులు కర్నె బాబురావు ఆగ్రహం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్:07: మణుగూరు ఏరియాలోని సింగరేణి సంస్థ పరిధిలోని పలు ఓబీ కంపెనీలు, ఎస్ఎంఎస్ ప్లాంట్ లో అడుగు అడుగున స్థానిక భూ నిర్వాసిత బిడ్డలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలుకనుమరుగవు తున్నాయ ని, సింగరేణి సిఎండి, జిల్లా కలెక్టర్ఆదేశాలనుపట్టించుకో కుండా కొందరు సింగరేణి అధికారులు, స్థానిక కంపెనీల ప్రతినిధులు యువతకు ఉపాధి కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సామాజిక సేవకులు కర్నె బాబురావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థతోపాటు అనుబంధ పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, సంస్థ సీఎండి పర్యావరణ ప్రేమికులు ఎన్ బలరాం కలెక్టర్ ఆదేశాలను సైతం స్థానిక సింగరేణి అధికారులు అమలు చేయడంలో చిత్తశుద్ధి చూడటం చూపడం లేదని ఆయన ఆరోపించారు.వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. స్థానిక సింగరేణి జిఎంకి పలు మార్లు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనివిజ్ఞప్తి చేశామని తెలిపారు. తన అనుమతి లేకుండా ఎవరికి ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని జిఎం తెలిపిన స్థానిక ఎస్ఎంఎస్ ప్లాంట్లు ఇటీవలే ప్లాంట్ లో పదహారు మందికి ఏ ప్రతిపాదికన పనిలోకి తీసుకొని వారికి ఉపాధికల్పించారో సింగరేణియాజమాన్యం సమా ధానం చెప్పాలన్నారు. అంతేకాకుండా ఒక్కొక్క నిరుద్యోగి దగ్గర నుండి కాంట్రాక్టర్లు మరియు సూపర్వైజర్లు పెద్ద ఎత్తున మడుపులు తీసుకొని పని కల్పించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. స్థానికంగా భూములనుకోల్పోయినిరాశ్రయులుగా మారిన యువతకు ఉపాధి చూపించకుండా కొందరు బడా బాబులకు ఉపాధి కల్పించారని ఇది ఎక్కడి న్యాయం అని ఆయన ప్రశ్నించారు. అలాగే నేను మణుగూరు ప్రాంత అధికార పార్టీ అనుబంధ కాంట్రాక్ట్ కార్మిక సంఘానికి నాయకు డిని అని తనకుతానేప్రచారంచేసు కుంటున్నా ఓ వ్యక్తి కాంట్రాక్ట్ కార్మికునిగా కొండాపురం సి హెచ్ పి బెల్ట్ క్లీనింగ్ లో ఇరవై ఏళ్లుగా పనిచేస్తూ మరోవైపు ఎస్ఎంఎస్ ప్లాంట్ లోకాంట్రాక్ట్ వర్కర్ గా రెండు చోట్ల ఎలా పనిచేస్తారని, సింగరేణి అధికారులకు గానీ, ఎస్ఎంఎస్ ప్లాంట్ కాంట్రాక్టర్ కు ఈ విషయం కనిపించడం లేదా అని నిలదీశారు. ఓవైపు ఉపాధి లేక యువత అల్లాడుతుంటే ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఎలా పని కల్పిస్తారని, దీనిపై సింగరేణి యాజమాన్యం దృష్టి కేంద్రీకరించాలని ఆయన కోరారు. ఈ విషయంపై ప్రశ్నించిన వారిపై సదరు నాయకుడు ఫోన్లో బెదిరింపులకు పాల్పడుతున్నారని,ఎస్ఎంఎస్ ప్లాంట్ లోని ఓ ఉన్నత అధికారి తన తప్పును సమర్ధించుకుంటూ సదరు వ్యక్తికే వత్తాసు పలుకుతూ ఆయనతోనే ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు, ఈవిషయాన్ని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, సింగరేణి డైరెక్టర్ (పా ),విజిలెన్స్ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి ఫిర్యాదు చేస్తానని బాబురావు స్పష్టం చేశారు. అలాగే కొన్ని కంపెనీలలో రాజకీయ పార్టీ నేతలు సూచించిన వారికి ఉపాధి ఉద్యోగాలు కల్పిస్తున్నారని, స్థానిక భూనిర్వాసితులకు తీరనిఅన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు నిరుద్యోగ యువతకు పని కల్పిస్తామంటూ మాయమాటలు చెప్పి వారి వద్ద నుండి ఓ కంపెనీలో పని చేసే సూపర్వైజర్ భారీగా ముడుపులు అందుకున్నారని, దీనిపై పూర్తిస్థాయిలో అధికారులు విచారణ జరిపించి, సదరు వ్యక్తిపై చర్యలు చేపట్టాలని, డిమాండ్ చేశారు. గతంలో ఇదే సూపర్వైజర్ పై పలువురు ఫిర్యాదు చేసిన సదర్ యాజమాన్యం ఆయనకే వత్తాసు పలకడంతో సూపర్వైజర్ ఆగడాలకు అడ్డు కట్ట పడటం లేదన్నారు. ఆయన చెప్పిందే వేదంలా ఆ కంపెనీలో ఉందని, ఆయనకు కాసులు ఇచ్చిన వారికి పని కల్పిస్తూ ఆదివాసి యువతకు సింగరేణి భూ నిర్వాసితులకు ఉపాధి అవకాశాలకు గండి కొడుతున్నారని బాబురావు విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక జి ఎం స్పందించి భూ నిర్వాసిత యువతకు, సింగరేణి మాజీ ఉద్యోగుల కుమారులకు, స్థానిక యువతకు స్థానికంగానే పని కల్పించాలని, స్థానిక ఎస్ఎంఎస్ ప్లాంట్ మరియు ఓబి కంపెనీలలో జరుగుతున్న అక్రమాలపై పూర్తి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని కోరారు. లేనియెడల భూ నిర్వాసితులతో స్థానిక యువతతో ప్రజాస్వామిక పద్ధతిలోఆందోళన తప్పదని కూడా ఆయన తెలిపారు.

# చంద్రపల్లిలో బడిబాట కార్యక్రమం



**ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ బడులు**

**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన**

**పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ**



తాండూర్ : తాండూర్ మండలంలోని చంద్రపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి, 5 సంవత్సరాలు పైబడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన విద్య, మరియు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వారు తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమం వల్ల గ్రామంలో విద్య కోసం ప్రజలలో మరింత ఆసక్తి పెరిగింది, మరియు ప్రభుత్వ పాఠశాలలకు ఉన్న విద్యార్థుల సంఖ్య పెరగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద, పాఠశాల చైర్మన్ పెండ్యాల చంద్రకళ, పిల్ల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో గణనీయంగా తగ్గిన పేదరికం



## ప్రపంచబ్యాంకు నివేదిక

న్యూఢిల్లీ : భారత్‌లో పేదల సంఖ్య తగ్గారని తాజాగా ప్రపంచబ్యాంకు నివేదిక వెల్లడించింది. 2011-12లో 27.1 శాతంగా ఉన్న పేదరికం రేటు 2022-23కి 5.3 శాతానికి తగ్గిందని తాజాగా వరల్డ్ బ్యాంకు నివేదిక పేర్కొంది. 2011-12 నాటికి 344.47 మిలియన్ల ప్రజలు పేదరికంలో మగ్గిపోయారని, ఇప్పుడు వారి సంఖ్య 2022-23 నాటికి 75.24 మిలియన్ల ప్రజలే పేదరికంలో ఉన్నారని వీరి సంఖ్య పదకొండేళ్ల కంటే ఇప్పుడు బాగా తగ్గిందని ఈ నివేదిక పేర్కొంది. అంటే దాదాపు 11 సంవత్సరాలలో 269 మిలియన్ల ప్రజలు తీవ్ర పేదరికం నుండి బయటపడ్డారని ఈ నివేదిక స్పష్టం చేసింది. ప్రధానంగా 2011- 12 నాటికి భారత్‌లో అత్యంత పేదవారిలో 65 శాతం మంది ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఉన్నారు. అయితే 2022-23 నాటికి ఈ రాష్ట్రాల్లో పేదరికం మూడింట రెండువంతలకు తగ్గింది. 2021 ధరల ఆధారంగా.. మూడు డాలర్లు (ఇండియన్ కరెన్సీలో 257 రూపాయలు) కంటే తక్కువ తక్కువ ఖర్చు పెడితే అంతర్జాతీయ దారిద్ర్య రేఖ కంటే దిగువ ఉన్నట్టుగా వరల్ బ్యాంకు అంచనా వేసింది. ఈ లెక్కన చూస్తే భారత్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతల్లో రోజుకు మూడు డాలర్ల కంటే తక్కువపెట్టే వారి సంఖ్య గణనీయంగా తగ్గిందని, దీంతో భారత్‌లో పేదరికం తగ్గిందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. 2017 ధరల ఆధారంగా.. 2.15 డాటర్లను తక్కువ ఖర్చుపెట్టి.. తీవ్ర పేదరికంలో ఉన్న భారతీయులు 2.3 శాతం మంది ఉన్నారు. 2011-12లో అత్యంత పేదరకంలో ఉన్న వారి శాతం 16.2 శాతం. ఇప్పుడు 2.3 శాతానికి తగ్గిందని ప్రపంచబ్యాంకు తాజా నివేదిక తెలిపింది. తాజా డేటా ప్రకారం రోజుకు 2.5 డాలర్లను కూడా ఖర్చుపెట్టలేనివారు 2011లో 205.93 మిలియన్ల ప్రజలు ఉంటే.. 2022 నాటికి 33.66 మిలియన్ల మందికి తగ్గారు. గడచిన 11 ఏళ్లలో గ్రామీణ తీవ్ర పేదరికం 18.4 శాతం నుండి 2.8 శాతానికి తగ్గింది. పట్టణ తీవ్ర పేదరికం 10.7 నుంచి 1.1 శాతానికి తగ్గింది. బహుమితీయ పేదరికపు సూచిక (ఎంపిఐ) 2005-06లో 53.8 శాతంగా ఉంది. 2019-21 నాటికి 16.4 శాతానికి తగ్గింది. 2022-23లో 15.5 శాతానికి తగ్గిందని ప్రపంచబ్యాంకు తాజా నివేదిక తెలిపింది. పేదరికాన్ని తగ్గించడంలో ప్రధాని మోడీ నాయకత్వం తీవ్రంగా కృషి చేసిందని వరల్డ్ బ్యాంకు పేర్కొంది. పిఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, జన ధన్ యోజన, ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాలతోపాటు, గృహ నిర్మాణం, ఇంధనం, బ్యాంకింగ్, ఆరోగ్య సంరక్షణకు సంబంధించి చర్యలు తీసుకోవడం వల్లే పేదరికం తగ్గిందని వరల్డ్‌బ్యాంకు పేర్కొంది.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం..

**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న- సదానందం**



జమ్మికుంట జూన్ 7: పేద ప్రజలకు ఉండడానికి గూడు నీడ ఏర్పాటు చేయడమే తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, అన్నారు. జమ్మికుంట మండలంలోని నగురం గ్రామానికి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు తొమ్మిది ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, హాజరై నగురం గ్రామానికి చెందిన అంతటి సంతోష్, కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శనివారం రోజున ఇల్లు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ముగ్గుపోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 9 సంవత్సరాల ప్రభుత్వము హయాంలో ఏ ఒక్క నిరుపేద ప్రజలకు ఇల్లు కట్టించి ఇచ్చిన పాపాన పోలేదని అప్పటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి పేద ప్రజల సమస్యలు తెలుసుకొని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 13 నెలల వ్యవధిలోనే తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని హుజురాబాద్ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడానికి కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు, లకు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూర సంపత్ రావు, యువజన కాంగ్రెస్ నగురం గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సంపత్, నగురం మాజీ సర్పంచ్ అంతటి విమల, సమ్మయ్య, చెరుకు దేవేందర్, పోల్సాని శ్రీనివాసరావు, కవ్వంపల్లి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు...

# ఘోస్టు ఉద్యోగులపై దృష్టి పెట్టాలి

విశాఖపట్నం: విశాఖ జీవీఎంసీలో కొంతమంది ఘోస్ట్ ఉద్యోగులు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయని, దీనిపై అధికారులు దృష్టిసారించి ఉద్యోగానికి రాకున్నా జీతం తీసుకుంటున్నవారి సంగతి తేల్చాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. 68వ వార్డు పరిధిలో విశాఖ డెయిరీ వ్యర్థాలను వెనక్కి వదిలేస్తుండడంతో వ్యవసాయ భూములు నాశనం అవుతున్నందున ప్రత్యేకంగా డ్రెయిన్ నిర్మించాలని కోరారు. గాజువాక నుంచి ఎలమంచిలి వరకూ రాష్ట్ర రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. విశాఖ నగర అభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పనిచేస్తున్నారని, త్వరలోనే యువ అధికారిని జీవీఎంసీ కమిషనర్‌గా నియమిస్తారని తెలిపారు.

# ఘనంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

**సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కాంపల్లి సతీష్ జన్మదిన వేడుకలు**

**- ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ ఆశ్రమంలో పిల్లలకు నోట్‌బుక్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ**

**- అశోక్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంకు కూలర్ అందజేత**

**- అమ్మపరివార్ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం**



రామగుండం: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కాంపల్లి సతీష్ జన్మదిన వేడుకలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. కాంపల్లి సతీష్ పుట్టిన రోజును పురస్కరించుకొని గాంధీ నగర్‌లోని ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ పిల్లల ఆశ్రమంలో పిల్లల మధ్య కాంగ్రెస్ పార్టీ 27వ డివిజన్ అధ్యక్షుడు కల్వల రంజిత్ ఆధ్వర్యంలో కాంపల్లి సతీష్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, పిల్లలకు స్వీట్లు, నోట్‌బుక్స్, పెన్నులు, పరీక్షలు ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, తాజా మాజీ కార్పొరేటర్ బొంతల రాజేష్, సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు, కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్, తాజా మాజీ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ కాంపల్లి సతీష్ ఆలిండియా అంబేద్కర్‌యువజన సంఘం నాయకునిగా, సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక నాయకునిగా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజ ల సమస్యలు పరిష్కరించడంలో తనవంతు బాధ్యత పోషిస్తూ కరోనాసమయంలో కూడా రామగుండం పారిశ్రామిక ప్రజలకు అనేక సమస్యల్లో ప్రజలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకునిగా ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల మనస్సుల్లో నిలిచిపోయారని, వారు ఏ కార్యక్రమం చేసిన నిస్వార్థంగా చేస్తుంటారని, సినీ హీరోల అభిమానుల ఐక్యం చేసి ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంచారని, వారు చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా కాంపల్లి సతీష్‌కి అంబేద్కర్, అబ్దుల్ కలాం, మహాత్మ జ్యోతి రావుపూలే, మానవతా వెలుగు జాతీయ అవార్డుతోపాటు దళిత రత్న అవార్డులు వచ్చాయని కొనియాడుతూ ఆపదలో ఉన్న వారికి తాను రక్తదానం చేయడంతోపాటు కాంపల్లి సతీష్ తన మిత్రులను, శ్రేయోభిలాషులను, సినీ హీరోల అభిమానులను రక్తదానం, చేసే విధంగా కృషి చేశారని, వారు చేస్తున్న రక్తదాన కార్యక్రమాలకు ఉత్తమ రక్తదాత అవార్డు కూడా వచ్చిందని, వారు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉంటూ ప్రజలకు మరింత సేవ చేయాలని కొనియాడారు. అశోక్ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బాలసాని స్వప్న తిరుపతి గౌడ్, అశోక్ నగర్ బస్తీవాసుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి, పిల్లలతో స్వీట్ల పంపిణీ చేయించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కాంపల్లి సతీష్ అంగన్‌వాడీ కేంద్రానికి కూలర్ అందించారు. అమ్మపరివార్ ఆశ్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పంజా అశోక్, పుల్లూరి మహేందర్ ఆధ్వర్యంలో వృద్ధులకు, పిల్లలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మహంకాళి యూత్ ఆధ్వర్యంలో, గోదావరిఖనికా రాజా యూత్, సామ్రాట్ యూత్, సినీ హీరోల అభిమాన సంఘాల ఆధ్వర్యంలో అనేక చోట్ల కాంపల్లి సతీష్‌తో కేక్ కట్ చేయించి, యూత్ నాయకులు స్వీట్లు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ వెంగళ పద్మ బాపు, 20వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్, సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శులు మేరుగు శ్రీనివాస్, మిడిదొడ్డి ప్రవీణ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గద్దల శశిభూషణ్, బూడిద మహేందర్, పులి మహేష్, మహంకాళి యూత్ నాయకులు జంబోజు శ్రీనివాస్, రామకృష్ణ, కవ్వంపల్లి అనిల్, లిల్లీ, జుబేర్, గోదావరిఖని కా రాజా యూత్ అధ్యక్షులు కవ్వంపల్లి వినయ్, నాయకులు రఘు, ఎస్సీ, ఎస్టీ దళిత సంఘాల నాయకులు బుషిపాక సంతోష్, నాయకులు పెనగొండ శ్యాం, గాలిపల్లి రాజేష్, ఇందారపు అనిల్, ఐరిపల్లి రవి, కాయిత రమేష్, కాయిత సురేష్, వినయ్, అరవింద్, రాంబాబు, రాయమల్లు, బాలకృష్ణ, కుమార్, అధిక సంఖ్యలో నాయకులు, వివిధ డివిజన్ల ప్రజలు కాంపల్లి సతీష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం







**- మొదటి విడతలో ఇళ్లు రానివారు ఆందోళన చెందొద్దు..**

**- అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తాం.**

**- వివిధ గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పత్రాల పంపిణి**


**- బడిబాట కార్యక్రమ పోస్టర్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే**

జయశంకర్ భూపాలపల్లి జూన్ 7: పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి మండలంలోని అటవీ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. కమలాపూర్, నాగారం, ఆజంనగర్, నందిగామ, పంబాపూర్, దూదేకులపల్లి, గొల్లబుద్దారం, రాంపూర్, ఆముదాలపల్లి, కొంపల్లి, గుడాడ్ పల్లి, గొర్లవీడు, వజినేపల్లి, నేరేడుపల్లి, ఎస్.యం కొత్తపల్లి, మోరంచపల్లి, శ్యాంనగర్ గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సభా వేదికలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం రూ.22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నిరోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతీ రూపాయి కూడా పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు పలువురు మాట్లాడుతూ... గత పదేళ్లుగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు ఇళ్లు మంజూరు కాలేదని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

కమలాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమ పోస్టర్ ను విడుదల చేసిన ఎమ్మెల్యే..రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు విద్యాశాఖ ఈరోజు నుండి 19వ తేదీ వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాగా, ఆ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కమలాపూర్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈ నెల 19వరకు ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఆ కార్యక్రమాలను విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్ఐపై దాడి కాంగ్రెస్ నేతల దాడి

ఖమ్మం జూన్ 7: ఖమ్మం జిల్లా కల్లూరులో కాంగ్రెస్ నేతలు రెచ్చిపోయారు. విధి నిర్వహణలో ఉన్న మహిళా ఎస్ఐపై దాడి చేశారు. ఆమె ఛాతీపై చేయి వేసి పక్కకు తోసేశారు. శుక్రవారం రాత్రి తల్లాడకు చెందిన కాంగ్రెస్ నేత రాయల రాము కల్లూరు ఎన్ఎస్పీలోని ఓ హోటల్‌కు వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న రాము.. పరోటా విషయంలో హోటల్ సిబ్బందితో వాగ్వాదం పెట్టుకున్నాడు. గొడవ ముదరడంతో రాము తన అనుచరులకు సమాచారం ఇచ్చాడు. తల్లాడ నుంచి కల్లూరుకు భారీగా చేరుకుని హల్‌చల్ చేశారు. దీంతో హోటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న కల్లూరు ఎస్ఐ హరిత.. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. కానీ వారు వినకపోవడంతోపాటు మరింత రెచ్చిపోయారు. కాంగ్రెస్ నేత రాయలు రాము సహా అతని అనుచరులు పోలీసులను దూషిస్తూ మహిళా ఎస్ఐతో వాగ్వాదానికి దిగారు. పరుష పదజాలంతో ఆమెను దూషించారు. దీంతో ఎస్ఐ హరిత.. రాముపై చేయి చేసుకున్నారు. నన్నే కొడతావా అంటూ మహిళ అనికూడా చూడకుండా ఆమె ఛాతీపై చేసివేసి తోసేశాడు. అప్రమత్తమైన పోలీసులు రాముతోపాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. మొత్తం ఆరుగురిపై కేసు నమోదుచేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. అధికారం మదంతో రెచ్చిపోయిన కాంగ్రెస్ నాయకులు మహిళా ఎస్ఐపై దాడిచేయడం పట్ల నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




# ఇష్టముంటే చాలు..
# ఈజీగా నేర్చుకోవొచ్చు!

ఇంగ్లీష్ అంటే ఇప్పటికీ చాలా మందికి మింగుడుపడని సబ్జెక్టు. ముఖ్యంగా తెలుగు మీడియంలో చదువుకున్న పిల్లలకు అదో జఠిల పదార్థం. అయితే అనంతపురం జిల్లాలోని సింగంపల్లి అనే పల్లెలో తెలుగు మీడియం చదువుకున్న అనిత మాత్రం 'గట్టిగా అనుకోండి చాలు.. ఇంగ్లీష్ వస్తుంది' అంటున్నారు. రోజువారి జీవితంలో జరిగే విశేషాలను 'స్మార్ట్ ఇంగ్లీష్ ట్యుటోరియల్స్' పేరుతో యూట్యూబ్ షార్ట్స్, రీల్స్‌లో సరళంగా ఆమె బోధిస్తున్నారు. పదిమందికీ స్ఫూర్తిగా నిలుస్తున్న ఈ ఇంగ్లీష్ టీచర్ అనిత ఇద్దరు బిడ్డల తల్లి. ఆమె విద్యాభ్యాసమంతా తెలుగు మీడియంలోనే జరిగింది. అయినా ఇంగ్లీషుపై పట్టు సాధించారు. ఒకప్పుడు తనని చూసి నవ్వుకున్న వాళ్లే ఇప్పుడు తను చేస్తున్న కృషిని అభినందిస్తున్నారు. సినిమా యాక్టర్ సునీల్ అనిత స్పోకెన్ ఇంగ్లీష్ వీడియోలను మెచ్చుకుంటూ గతంలో ఓ వీడియో కూడా చేశారు. అనిత చేసిన వీడియోలు వందలోపే ఉంటాయి. కానీ లక్షల్లో వీక్షకులు ఉన్నారు. ఆమె సాధించిన ఈ విజయం వెనుక ఎంతో కృషి దాగుంది.అనిత స్వగ్రామం ఆత్మకూరు మండలం సింగంపల్లి గ్రామం. తల్లి మణి, తండ్రి శ్రీనివాసులు, సోదరి ఉన్నారు. పీజీ వరకు చదివారు. తెలుగు మీడియంలో చదివిన అనిత ఇంగ్లీషులో పట్టు సాధించాలని ఎందుకు అనుకున్నారో ఆమె స్వయంగా చెప్పారు. 'గూగుల్, యూట్యూబ్, ఇన్స్టా, ఫేస్బుక్.. ఇలా ఎక్కడైనా ఇంగ్లీషే. ఈ భాష నేర్చుకోలేకపోతే భవిష్యత్‌లో ముందుకెళ్లలేం అనిపించేది. అయితే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న అమ్మాయిగా ఇంగ్లీష్ అంటే మొదటి నుంచీ చాలా భయం. టెన్సెస్ బట్టీపట్టి నేర్చుకుని, ఎంత ప్రయత్నించినా ఈ భాష రాదని ఒక నిర్ణయానికి కూడా వచ్చేశాను. పెళ్లి, పిల్లలతో ఖాళీగా ఉన్న నేను ఒకరోజు మా అబ్బాయి స్కూలుకి వెళ్లా. అక్కడి టీచర్లతో పేరెంట్స్ అంతా ఇంగ్లీషులోనే మాట్లాడుతున్నారు. వాళ్లని చూస్తే ఇంగ్లీష్ వచ్చిన వాళ్లదే పైచేయి అనిపించింది. చాలా నామోషీగా అనిపించింది. అసలు నాకెందుకు ఇంగ్లీషు రాదు? ఇంగ్లీషు అంత కష్టమా? అనే ఆలోచనలు ఆ రోజంతా వేధించాయి. నా భర్త గంగాధర్ నన్ను ఎంతో ప్రోత్సహించారు. 'నీకు చదువు విలువ తెలుసు నువ్వు ఏదైనా నేర్చుకోగలవు అంటూ నాకు మద్దతుగా నిలబడ్డారు. అలా 2016లో ఇంగ్లీష్ నేర్చుకోవడానికి ముందడుగేశాను.

ఇంగ్లీష్ నేర్చుకోవాలనే ఎమోషన్ ఎవరికైనా ఉంటుంది. అయితే ఎలా నేర్చుకోవాలి? నాకైతే మొదట్లో నేర్చుకోవటమే కష్టం అనిపించింది. అయినా వెనక్కి తగ్గలేదు. పుస్తకాలు చదివా. రోజువారి పనుల్ని, మన కళ్లముందు కనిపించేవన్నీ వాక్యాలుగా రాసుకున్నా. ఇంగ్లీషులో మాట్లాడుతుంటే నా చుట్టూ ఉండేవాళ్లు 'రాకున్నా బడాయి గా ఇంగ్లీష్ మాట్లాడుతోందంటూ కామెంట్స్ చేశారు. నేనేమీ పట్టిం చుకోలేదు. ప్రతిరోజూ నోట్స్ ప్రిపేర్ చేసుకునేదాన్ని. సందేహాలొస్తే గూగులమ్మను అడిగేదాన్ని. అమెరికాలో ఉండే బంధువులతో ఇంగ్లీషు లో మాట్లాడేదాన్ని, యూట్యూబ్లో ట్యుటోరియల్స్ ఫాలో అయ్యేదాన్ని. గృహిణిగా అన్ని పనులు చేసుకుని, ఇద్దరు పిల్లల ఆలనా పాలనా చూసుకుంటూనే రోజుకు రెండు గంటలు సాధన చేసేదాన్ని."

ఎవరైనా నేర్చుకోవచ్చు: పెళ్లయ్యాకే డిగ్రీతో పాటు ఎంఎ ఇంగ్లీష్, ఎమ్మెస్సీ బయో కెమిస్ట్ చదివాను. ఇంగ్లీషుపై పట్టు సాధించాను. లాక్‌డౌన్ సమయంలో ఆన్లైన్లో రోజుకి ఆరు గంటల పాటు ఇంగ్లీషు బోధించా. నా దగ్గర నేర్చుకున్న వాళ్ళు నాకంటే పెద్దవాళ్లు. ఏదో ఒక స్పోకెన్ ఇంగ్లీషుకెళ్లి ఇక భాష రాదని నిర్ణయించుకున్న వాళ్ళే. అలాంటి వాళ్లు నా క్లాస్‌లు విని ఎంతో నేర్చుకున్నారు. ఎవరైనా, ఎప్పుడైనా భాష నేర్చుకోవచ్చు. 'బెటర్ లేట్‌దాన్ నెవర్' అంటుంటా. నేర్చుకోవాలనే తపన, అవసరం, ఆసక్తి ఉండాలంతే. 'నాకేమీ వనరుల్లేవు' అని ఎప్పుడూ నిరుత్సాహపడద్దు. ఒక్క స్మార్ట్ ఫోను ఉంటే చాలు. ఇంగ్లీష్ నేర్చుకోవడం ఒన్డే మ్యాచ్ కాదు. ఇదో నిరంతర సాధన: ప్రస్తుత పరిస్థితుల్లో సోషల్ మీడియా ప్రభావం చాలా ఉంది. అయితే ఇక్కడ ఎంటర్ టైన్‌మెంట్‌కి అధిక ప్రాధాన్యత ఇస్తారు. అయినా నా స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసుల కోసం 'స్మార్ట్ ఇంగ్లీష్ ట్యుటోరియల్స్' పేరుతో ఓ యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించా. 'ఇంగ్లీష్ ఎడ్యుకేషన్' చూస్తారో లేదో అనుకున్నా. యూట్యూబ్లో చేసిన పెద్ద వీడియోల కంటే అందరికీ అర్థమయ్యేలా చేసిన కొన్ని షార్ట్స్, రీల్స్ బాగా పాపులరయ్యాయి. ఇది ఊహించలేదు. ఆత్మ విశ్వాసం తోడైంది: "మాట్లాడటం, రాయటం, చదవటమే నా ప్రపంచం. నాలోని మొండితనమే భాష నేర్చుకోవటానికి కారణమైంది. బయటివాళ్లు ఏమనుకుంటారోననే భయంతో ఇంట్లో మా పిల్లలతోనే ఇంగ్లీష్ మాట్లాడేదాన్ని 'బాగా మాట్లాడుతున్నావని కొందరంటే.. ఒక ఇంగ్లీష్ ఇనిస్టిట్యూట్‌కి ట్రైనర్గా వెళ్లి అక్కడ డెమో ఇచ్చా. అక్కడ గృహిణులు, ఉద్యోగులు, బిటెక్ చదివిన వాళ్లు ఉన్నారు. సొంతంగా చేసుకున్న మెటీరియల్‌తో పాటు బోధనా తీరు అక్కడి మేనేజ్‌మెంట్‌కి నచ్చింది. ప్రశంసలందుకున్న ఆ రోజు నాలో



ఆత్మవిశ్వాసం పెరిగింది. అలా మూడేళ్లు అక్కడ ఉద్యోగం చేశాను.అదే నా కల!: ఒకప్పుడు వెటకారంగా 'బట్లర్ ఇంగ్లీష్' అని వెక్కిరించినోళ్లు ఇపుడు నాతో మాట్లాడటానికి జంకుతున్నారు. ఇంగ్లీషు నేర్చుకుంటే ఎన్నో ఉపాధి అవకాశాలు వస్తాయి. నేను సాఫ్ట్‌వేర్ కోర్సులు కూడా చేశాను. యూట్యూబ్లో నా వీడియోలు వంద కూడా ఉండవు. కొన్ని వీడియోలను లక్షల మంది చూశారు. ఇద్దరు పిల్లల తల్లి అయిన నేను ఇంగ్లీష్ నేర్చుకోవటానికి పడిన కష్టాలు ఇతరులు పడకూడదనుకున్నా. నేర్చుకున్న టెక్నిక్స్, టీచింగ్ మెథడ్స్ చెప్పాలనే సదుద్దేశంతో వీడియోలు చేస్తున్నాను.

నేను సాధించిన ఈ చిన్న విజయం. కొందరికైనా స్ఫూర్తిగా మిగిలితే చాలు. నాలాంటి ఎంతోమంది, ఇంగ్లీషంటే భయపడేవారందరూ ఇంగ్లీష్ మాట్లాడేలా చేయాలన్నదే నా కల'.

# ఒగ్గు కళను నెగ్గించింది



కళా ప్రపంచంలో ఆడవేషం కట్టిన పురుషులెందరో లబ్ధప్రతిష్ఠులుగా ముద్ర పడ్డారు. పురుషుడిగా ఆహార్యం మార్చుకున్న స్త్రీమూర్తుల ప్రస్తావన మాత్రం ఎక్కడో గానీ కనిపించదు. అలాంటి అరుదైన కళాకారిణి జమ్మ మల్లారి. ఉగ్గుపాల వయసు నుంచే ఒగ్గు కథలవైపు మొగ్గు చూపించిన ఆమె.. ఆరు దశాబ్దాలుగా అతనిగానే ఆ జానపద కళారూపాన్ని తన భుజాలపై మోస్తున్నారు. చిన్నప్పటి నుంచి పురుష ఆహార్యంలోనే కనిపించే మల్లారి.. కామరతి కళారూపం ప్రదర్శించినప్పుడు స్త్రీమూర్తిగా కనువిందుచేస్తుంది. ఒగ్గు కళకే తన జీవితాన్ని అంకితం చేసి, తెలంగాణలో ఒగ్గు కథ తొలి మహిళా కళాకారిణిగా గుర్తింపు పొందిన జమ్మ మల్లారి ప్రస్థానం ఇది..జానపదానికి ఆలవాలం తెలంగాణ. తమ జీవితాన్ని ధారపోసి అంతరించిపోతున్న కళారూపాలను నిలబెట్టిన మహనీయులు ఎందరో! అలాంటి వారిలో ఒకరు జమ్మ మల్లారి. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి ఆమె స్వగ్రామం. జమ్మ గుండాలు– చెన్నెమ్మ దంపతులకు ఏడుగురు ఆడకూతుళ్లు, ముగ్గురు కొడుకులు. వారిలో ఒకరు మల్లారి. ఆమె తండ్రి గుండాలు ఒగ్గు కళాకారుడు. దేవుడి లగ్గాలు చేయించేవాడు. ఆయన సంతానంలో ఎవరికీ పట్టుచిక్కని ఒగ్గు కథపై మల్లారికి చిన్నప్పుడే ఆసక్తి ఏర్పడింది. తండ్రితో దేవుడి లగ్గాలకు, ఒగ్గు కథ ప్రదర్శనలకు తోడుగా వెళ్తుండేది. తండ్రి కథ చెబుతుంటే.. తాళం కొడుతూ, డోలు వాయిస్తూ, రాగాలు తీస్తూ మెలకువలు ఒడిసిపట్టింది. అలా చిన్నప్పటి నుంచే తండ్రి వారసత్వాన్ని అందిపుచ్చుకునే ప్రయత్నం చేసింది.

పదహారేండ్లకే..: మల్లారి తన పదహారో యేట తొలిసారి సొంతంగా ఒగ్గు కథ చెప్పింది. మొదటి ప్రదర్శనతోనే అందరినీ కట్టిపడేసింది. అలా మొదలైన ఆమె ప్రస్థానం నేటికీ అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. విలక్షణమైన గాత్రం, సలక్షణమైన శ్రుతిలయలు ఆమె సొంతం. బీరప్ప గాథ, మల్లన్న కథ, ఎల్లమ్మ వ్యథ ఇలా ఏ దేవుడి చరితనైనా మల్లారి పూర్తి సాధికారతతో విడమరచి పాడేది. ఒగ్గు కథలు కేవలం మగవాళ్లకే పరిమితమైన రోజుల్లో ఆమె గజ్జెకట్టి, తలపాగా చుట్టి, భుజాన గొంగళి వేసుకొని.. పురుషుడి ఆహార్యంలో అనర్గళంగా కళను ప్రదర్శించేది. ఆమె ఒగ్గు కథ చెబుతుంటే.. ఎన్ని పనులున్నా ఒగ్గేసి ఊ కొడుతూ మైమరచిపోయేవారు జనం. ఆడపిల్లలు గడప దాటితే నేరమనుకునే ఆ రోజుల్లో తండ్రి ప్రోత్సాహంతో ముందడుగు వేసింది మల్లారి. సొంతూళ్లో మొదలైన ఆమె కళావిన్యాసం అనతి కాలంలోనే ఎల్లలు దాటి ఇతర రాష్ట్రాల్లోనూ చిందేసింది. మల్లారి ప్రదర్శన ఉందని తెలిస్తే చాలు.. చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలూ తండోపతండాలుగా తరలి వచ్చేవారు. తెలుగు రాష్ట్రాల్లో వేలాది ప్రదర్శనలు ఇచ్చి.. తెలంగాణ ఒగ్గు కథకు తానెక్కిన ప్రతి వేదికపైనా పట్టం కట్టింది జమ్మ మల్లారి.

దేవుడికే అంకితం..: కళా సేవలో తరిస్తున్న తన జీవితాన్ని సాధారణ మనుషులతో పంచుకోవాలని భావించలేదు మల్లారి. వేలాదిగా దేవుడి లగ్గాలు చేసిన ఆమె.. ఆ దేవుణ్నే మనువాడింది. తన పద్దెనిమిదో యేట బీరప్ప స్వామినే భర్తగా స్వీకరించింది. ఒగ్గు కథనే తన సంతానంగా భావించి, ఆ కళా రూపాన్ని పెంచి పోషించింది. తెలంగాణలో ఎక్కడ బీరప్ప కల్యాణం జరిగినా.. అక్కడ మల్లారి కచ్చితంగా ఉండాల్సిందే! ఆ స్వామి గాథను నోరారా వినిపించాల్సిందే అన్నంతగా ప్రశస్తి పొందింది ఈ జానపద కళారాజ్ఞి.అనర్గళం.. అప్రతిహతం..: మల్లారి బడికి వెళ్లి చదువుకున్నది లేదు. అయితేనేం, ఆమె ఏకసంతాగ్రాహి. తండ్రి చెబుతున్న కథలు విని మనోఫలకంపై ముద్రించుకుంది. అందుకేనేమో, గంటల తరబడి సాగే ఒగ్గు కథలను ఎలాంటి పుస్తకాలు చూడకుండా అలవోకగా, తడబాటు లేకుండా చెప్పేస్తుంటుంది. 'ఇప్పుడు వయసు పైబడటంతో ఎక్కువసేపు నిలబడలేకపోతున్నాను. కూర్చొనే కథ చెబుతున్నాను. నా బొందిలో ప్రాణం ఉన్నంత వరకు ఒగ్గు కథ చెప్పడంలో తగ్గేదే లేదు. నేను ఎక్కడికి వెళ్లినా చక్కగా ఆదరిస్తున్నారు. ఇది నాకు దక్కిన గౌరవంగా భావించడం లేదు. ఒగ్గు కళ ద్వారా నాకు కలిగిన అదృష్టం' అని వినమ్రంగా చెబుతారు 80 ఏండ్ల మల్లారి. ఆరోగ్యం అంతగా సహకరించకపోయినా ఒగ్గు కథ ఉందంటే చాలు మల్లారి సిద్ధమైపోతారు. శక్తినంతా కూడదీసుకొని కథను రక్తికట్టిస్తారు.తెలంగాణ వచ్చాకే గుర్తింపు: దబ్బు ఏండ్లపాటు ఒగ్గు కథకు తన జీవితాన్ని అంకితం చేసిన జమ్మ మల్లారిని అప్పటి ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవు. తెలంగాణ ఏర్పడి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే మల్లారికి సరైన గుర్తింపు లభించింది. తన ప్రాణం పెట్టి ఒగ్గు కళకు జీవం పోసిన మల్లారికి 2020లో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర విశిష్ట మహిళా పురస్కారాన్ని ప్రదానం చేసింది. లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానిం చింది. ఆమె చెప్పిన ఒగ్గు కథలు.. ఈ జనపద కళారూపాన్ని మరింత కాలం పదిలంగా కాపాడతాయని చెప్పడంలో సందేహం లేదు.

ఈ జీవితానికిది సాలు: మా తాతల, తండ్రుల కాలం నుంచి ఒగ్గు కళనే నమ్ముకున్నరు. నేను కూడా దాన్నే నమ్ముకున్నా. మా నాయన నన్ను దేవుడిక్చి పెండ్లి చేసిండు. అప్పటి నుంచి నా జీవితం దేవుడికే అంకితం చేసిన. నేను వేలకొద్దీ దేవుడి లగ్గాలు, పూజలు చేయించిన. ఎన్నెన్నో ఒగ్గు కథలు చెప్పిన. ఎన్ని చేసినా.. తెలంగాణ వచ్చిందాక నాకు గుర్తింపు రాలె. కేసీఆర్ సార్ సీఎం అయ్యాకనే నేను అందరికి తెలిసిన. రవీంద్రభారతిలో చక్కగ సన్మానం చేయించిండు. అది నాకు జరిగింది కాదు. మన తెలంగాణ కళ ఒగ్గు కథకు జరిగిన ముచ్చట. ఆయన లెక్కనే ప్రతి ఒక్కరూ జానపద కళలను ఆదరించాలె. కళను బతికించాలె. నా వరకైతే, నేను బతికున్నంత కాలం ఒగ్గు కథలు చెప్తా! ఈ జీవితానికి ఇది సాలు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్.. ఎమ్మెల్యే గండ్ర



జయశంకర్‌భూపాలపల్లి జూన్ 7: ఈద్ ఉల్–అధా (బక్రీద్) పర్వదినం సందర్భంగా శనివారం ముస్లిం సోదరులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డ, గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ఈద్గా లల్లో జరిగిన బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం బక్రీద్ పండుగ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని సందేశాన్ని బక్రీద్ తెలుపుతుందన్నారు.

బాంబులగడ్డ, చెల్పూర్ ఈద్గా లల్లో వివిధ అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు ఉన్నారు.

# సొంతింటి కల సాకారం చేసిన రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు...



**కేశవపూర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు...**

జమ్మికుంట జూన్ 7: ప్రజా ప్రభుత్వంలో పేదవారి సొంత ఇంటి కల సాకారం చేస్తూ శనివారం రోజు జమ్మికుంట మున్సిపల్ లోని 15వ వార్డ్ కేశవపూర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ముగ్గు పోయడం జరిగిందిఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు హుజూరాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు,కు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, టిపిసిసి ప్రచార కమిటీ సాయిని రవి, మార్కెట్ వైస్ చైర్మన్ సత్తిష్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ కుమ్మరి శ్యామ్, మరియు 15వ వార్డ్ నాయకులు పాతకాల అనిల్, సతీష్, సుధాకర్, ప్రణయ్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా ఈద్-ఉల్ జుహా (బక్రీద్) వేడుకలు



కమాన్ పూం జూన్ 7. కమాన్ పూర్ మండలంలో ఈద్ ఉల్ జుహ (బక్రీద్) పండుగ వేడుకలు శనివారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నూతన వస్త్రాలు ధరించి కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఈద్గాకు వెళ్లి బక్రీద్ యొక్క విశిష్టతను మత గురువు షోయబ్ ఆలం వివరించారు. అనంతరం బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాలో నమాజ్ చేశారు. అనంతరం చిన్న పెద్ద తారతమ్యం లేకుండా బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తమ ఇండ్లలో పొట్టేళ్లను కుర్బాని ఇచ్చి మూడు భాగాలు చేసి వాటిని ఒక భాగం సొంతం ఒక భాగం బంధుమిత్రులకు ఒక భాగం పేదలకు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో రఫీ అహ్మద్ ఖాన్, ఖాలీక్, షౌకత్ ఖాన్, హబీబ్, ముఖిద్ సెట్, వహాబ్, ఇంతియాజ్, మతిన్ ఖాన్, షాకీర్, డాక్టర్ సాజిద్, దిల్షాద్, మున్వర్, లల్లు, అజార్ తదితరులు పాల్గొన్నారు. వీరికి సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, నాయకులు నల్లవెల్లి శంకర్, తదితరులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై జక్కుల రవళి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS**, and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460